مركز أصول
Osoul Center
www.osoulcenter.com
Rabwah

# నీ ప్రియమైన ప్రవక్త (స) తో ఒక రోజు



రచయిత: ఖాలిద్ అయ్ మన్ బిన్ అబ్దుల్ అజీజ్

అనువాదం: ముహమ్మద్ అసదుల్లా ఉమరి

# يوم مع حبيبك ﷺ


تأليف

**أبو خالد أيمن بن عبدالعزيز أبانمي**

راجعه فضيلة الشيخ

**د. عبدالكريم بن عبدالله الخضير**

ترجمة ومراجعة

**أسد الله محمد أمان الله**


తెలుగు

Telugu

تلغو

ح جمعية الدعوة والإرشاد وتوعية الجاليات بالربوة ، ١٤٤٤هـ

**فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر**

أبانمي ، أيمن بن عبدالعزيز بن عبدالمحسن

يوم مع حبيبك صلى الله عليه وسلم - التلغو. / أيمن بن عبدالعزيز بن عبدالمحسن أبانمي - ط١

- الرياض، ١٤٤٤هـ

٨٨ ص، ١٢ سم x ١٦,٥ سم

ردمك : ٩٧٨-٦٠٣-٨٣٨٢-٤٨-٦

١- السرة النبوية　　　أ.العنوان

**ديوي ٢٣٩　　　١٤٤٤/٦١٥٤**

**رقم الايداع: ١٤٤٤/٦١٥٤**

**ردمك : ٩٧٨-٦٠٣-٨٣٨٢-٤٨-٦**

Osoul Center
www.osoulcenter.com

ఈ పుస్తకం మరియు దాని డిజైనింగ్ 'ఉసూల్ సెంటర్'చే రూపొందించబడినది, ఈ పుస్తకంలో ఉపయోగించబడిన అన్ని ఫోటోల పై ఉసూల్ సెంటర్ పూర్తి హక్కులు కలిగి ఉంటుంది, ప్రతి ముస్లిము ఈ పుస్తకాన్ని ఏ విధంగానైనా ముద్రించడానికి మరియు ప్రచురించడానికి ఉసూల్ సెంటర్ అనుమతినిస్తోంది, అయితే దీని గురించి సెంటర్ కు ముందుగా తెలియజేయవలసి ఉంటుంది, ఈ పుస్తకంలో ఎటువంటి మార్పులు చేయడానికి అనుమతి లేదు, ముద్రణలో ఉన్నత నాణ్యతా ప్రమాణాలను పాటించవలసినదిగా ఉసూల్ సెంటర్ గట్టిగా సిఫార్సు చేస్తోంది.

+966 11 445 4900

+966 11 497 0126

P.O.BOX 29465 Riyadh 11457

osoul@rabwah.com

www.osoulcenter.com

بسم الله الرحمن الرحيم

# విషయ సూచిక


| | |
|---|---|
| నీ ప్రియమైన ప్రవక్త(స)తో ఒక రోజు | 9 |
| దైవప్రవక్త (స) వారి వర్ణన | 17 |
| మేల్కొవడం, వదూ మరియు నమాజులోని ఆదర్శం | 19 |
| నమాజుకు సంబంధించి ప్రవక్త (స) వారి ఆదర్శం | 27 |
| ఉదయం మరియు సాయంత్రం పఠించే దుఆలు | 49 |
| తినడం మరియు త్రాగడంలో ప్రవక్త(స)వారి ఆదర్శం | 59 |
| దుస్తులు ధరించడం, నడక, స్వారీ, మరియు ప్రయాణంలోని ఆదర్శం | 63 |
| తోటి వారితో దైవ ప్రవక్త(స) వారి వ్యవహార శైలి | 67 |
| తన కుటుంబ సభ్యులితో ప్రవక్త(స) వారు మెలిగే విధానం | 75 |

# నీ ప్రియమైన ప్రవక్త(స)తో ఒక రోజు

తను ఎంచుకున్న చిట్టచివరి ప్రవక్త (స)ను అనుసరించడం ద్వారానే తనపట్ల ప్రేమను వ్యక్త పరిచే మార్గంగా మలచిన అల్లాహ్ కే సర్వప్రశంసలు, సర్వ పొగడ్తలు శోభిస్తాయి.

قال تعالى: ﴿قُلْ إِن كُنتُمْ تُحِبُّونَ ٱللَّهَ فَٱتَّبِعُونِى يُحْبِبْكُمُ ٱللَّهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ ۗ وَٱللَّهُ غَفُورٌ رَّحِيمٌ﴾ [آل عمران : ٣١].

(ఓ ప్రవక్తా!) ఇలా అను: "మీకు (నిజంగా) అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే మీరు నన్ను అనుసరించండి. (అప్పుడు) అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు మరియు మీ పాపాలను క్షమిస్తాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత." (ఆలె ఇమ్రాన్ - 31).

ఒక విశ్వాసిగా ప్రాపంచిక విషయాల పట్ల ప్రవక్త (స) కన్నా అధిక ప్రేమను కలిగి ఉండడం అనేది విశ్వాసానికి విరుద్ధమైన విషయం.

وَعَنْ أَنَسٍ رَضِيَ الله عَنْهُ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: «**لاَ يُؤْمِنُ أَحَدُكُمْ حَتَّى أَكُونَ أَحَبَّ إِلَيْهِ مِنْ وَالِدِهِ وَوَلَدِهِ وَالنَّاسِ أَجْمَعِينَ**». [صحيح البخاري]

అనస్ (ర) వారి ఉల్లేఖనం: దైవప్రవక్త (స) వారు ఇలా సెలవిస్తున్నారు: "మీలో ఎవ్వరూ కూడా తన సంతానం కంటే, తన తల్లితండ్రుల కంటే మరియు తన ప్రజలందరీ కంటే కూడా ఎక్కువగా నా పట్ల ప్రేమ కలిగి లేనంతవరకూ సంపూర్ణ విశ్వాసులు కాజాలరు". (బుఖారీ, ముస్లిం)

సూర్యునిలా కాంతులను వెదజల్లుతూ మానవాళిని సత్యం వైపుకు నడిపించిన మహనీయ దైవప్రవక్త ముహమ్మద్ (స) వారిపై, వారి కుటుంబీకులపై, వారి అనుచరులపై, తాబయీన్ల పై, మక్కా నుండి మదీనాకు వలసవెళ్ళిన ముహాజిరీన్ల పై, వలసవచ్చినవారందరినీ ఆదుకున్న అన్సార్'ల పై అనంతమైన శుభాలు మరియు అపారమైన కారుణ్యాలు కురుయుగాక.

ఒక నిజమైన విశ్వాసి తన జీవితంలో మహనీయ ప్రవక్త(స)ను చాలా మిస్ అవుతాడు, వారి(స)ని చాలా తలచుకుంటాడు, ప్రవక్త(స)తో కలసి ఉండే భాగ్యం, వారి అమూల్యమైన జ్ఞాన వచనాలను వారి సమక్షంలోనే ఆలకించే అవకాశం, మనస్సులను కట్టిపడేసే వారి(స) వ్యవహార శైలి, తోటి వారితో వారు పంచే ప్రేమానురాగాలు, ప్రభువు సమక్షంలో వారు చేసే ఆరాధనలు, మరెన్నో అమూల్యమైన ఆచరణాలను నా కనులారా దర్శించే భాగ్యం దక్కి ఉంటే ఎంత భాగ్యం చేసుకున్నవాడినై ఉండేవాడినో అని భావోద్వేగానికి గురవుతాడు, తన సర్వ ఐశ్వర్యాలన్నిటినీ అర్పించుకొనైనా సరే ఆ అరుదైన అవకాశాన్ని చేజిక్కుకొని ధన్యుడైపోవాలని ఉబలాటపడతాడు.

దైవ ప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చారు:

**عَنْ أَبِي هُرَيْرَةَ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «مِنْ أَشَدِّ أُمَّتِي لِي حُبًّا نَاسٌ يَكُونُونَ بَعْدِي يَوَدُّ أَحَدُهُمْ لَوْ رَآنِي بِأَهْلِهِ وَمَالِهِ» .**

అబూ హురైరా (ర) వారి ఉల్లేఖనం : దైవప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చారు: "నా ఉమ్మతులో నా తరువాత వచ్చేవారు నా పట్ల అందరికన్నా ఎక్కువగా ప్రేమను కలిగి ఉంటారు, వారిలో ప్రతిఒక్కడూ తన ధనాన్ని, తన సర్వస్వాన్ని అర్పించుకునయినా సరే నను చూసే భాగ్యం గలిగితే ఎంత బాగుండు అని తలపోస్తాడు", (ముస్లిం)

తాబాయీనుల పరిస్తితి కూడా ఇలానే ఉండేది.

ఇబ్ను సీరీన్ రహిమహుల్లాహ్ వారు ఉబైద్ బిన్ అమర్ వారితో ఇలా సెలవిస్తున్నారు : మా వద్ద అనస్ బిన్ మాలిక్ (ర) వారి నుండి దక్కిన దైవప్రవక్త (స) వారి కొన్ని వెంట్రుకలు ఉండేవి. ప్రవక్త (స) వారి వెంట్రుకల గురించి నా భావన ఏమంటే వాటిలోని ఏ ఒక్క వెంట్రుక కూడా ఈ ప్రపంచం మరియు అందులోని సర్వస్వం కన్నా ప్రియమైనది.

ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ఇమామ్ దహబీ వారు ఇలా సెలవిస్తున్నారు:

ప్రవక్త (స) వారి తరువాత యాభై సంవత్సరాలకు పుట్టిన వారే ప్రవక్త(స) వారి ఒక్క వెంట్రుక గురించి ఇలాంటి భావాలు వ్యక్తి పరుస్తూ ఉంటే ఇక మనకే గనక ఈ రోజున ప్రామాణికమైన ఆధారాలతో నిరూపించబడిన ఒకే ఒక్క వెంట్రుకే గనక దొరికితే మరి పరిస్తితి ఎలా ఉంటుంది!?

దహబీ వారు ఇలా సెలవిస్తున్నారు: దైవప్రవక్త (స) వారు శిరోముండనం చేసుకునేటపుడు, అడిగిన వారందరికీ వారి గౌరవార్ధం తన వెంట్రుకలను పంచేవారని నిరూపించబడి ఉన్నది, ఒకవేళ నాకే గనక ఆధారాలతో నిరూపించబడిన ఒకే ఒక్క వెంట్రుకే గనక దక్కితే ఇక ఆ అదృష్టం గురించి ఏం చెప్పమంటారు!?

జూబైర్ బిన్ నుఫైల్ వారు ఇలా సెలవిస్తున్నారు: మేము మిక్దాద్ బిన్ అల్ అస్వద్ (ర) వారి వద్ద కూర్చుని ఉన్నాము, అంతలో ఒక వ్యక్తి అటుగా వెళుతూ "దైవప్రవక్త (స) వారిని చూసిన ఈ రెండు కళ్ళూ శుభప్రదమవుగాక! మీరు చూసినది మాకు కూడా చూసే భాగ్యం గలిగి ఉంటే ఎంత బాగుండు ? అని తన ప్రగాఢ ఆకాంక్షను వెలిబుచ్చారు.

దైవ ప్రవక్త (స) వారి సేవకుడిగా ఉండిన అనస్ బిన్ మాలిక్ (ర) వారిని చూసినపుడు సాబిత్ అల్ బన్నానీ వారు అనస్ (ర) వారి చేతులను ముద్దాడే వారు, ఈ చేతులు దైవప్రవక్త (స) చేతులను తాకిన చేతులు అని అనేవారు.

తాబాయీన్ లలో యహ్యా బిన్ హారిస్ మరియు వాసిలా బిన్ అల్ అస్కా వారు, సలమత బిన్ అల్ ఆక్వా ఎదురైనపుడు ఇలానే చేసేవారు, ప్రవక్త (స) వారి చేతిపై 'బైఅత్' చేసిన ఆ చేతిని ముద్దాడేవారు.

హసన్ బసరీ (ర) ఒక నిజమైన సంఘటనను ప్రస్తావించారు :

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ వారి ఉల్లేఖనం: "దైవ ప్రవక్త (స) వారు మసీదులో ప్రసంగించే ప్రారంభపు రోజుల్లో నుంచోవడానికి ఒక చెట్టు యొక్క మొద్దును వినియోగించేవారు, ఆ చెట్టు మొద్దు పై నుంచుని ప్రవక్త వారు ప్రసంగించేవారు, కొంత కాలం తరువాత దాని స్థానంలో ఒక మింబరు తయారు చేయబడినది, దానితో ఆ పాత మొద్దును వదిలేయడం జరిగింది. ఉన్నట్టుండి ఒక రోజు ఆ మొద్దునుండి ఒక రకమైన శబ్దం రావడం మొదలయింది, ఆ శబ్దం గర్భం దాల్చిన ఒంటె చేసే శబ్దం వలె ఉన్నది, దైవప్రవక్త (స) వారితో పాటు అక్కడ మసీదులో ఉన్న వారందరూ ఆ శబ్దాన్ని విన్నారు, అది గమనించిన ప్రవక్త (స) వారు ఆ మొద్దుపై తన చేయిని ఉంచారు, దానితో ఆ శబ్ధం ఆగిపోయినది". (బుఖారీ).

ఈ హదీసును ప్రస్తావిస్తూ హసన్ బసరీ ఇలా సెలవిచ్చారు: "ఓ విశ్వాసులారా ఒక కట్టె ముక్క కూడా దైవప్రవక్త కోసం ఇలా ఆరాటపడుతుంటే ఇక మీరందరూ దానికన్నా ఎక్కువ అర్హులు"

తాబయీలు ప్రవక్త (స) వారిపై అమితమైన ప్రేమను కలిగిఉండడమే కాకుండా వారి  అమూల్యమైన బోధనలపై కూడా తు.చ. తప్పకుండా అమలు చేసేయడానికి పరితపించేవారు,  ఈ విషయంలో సహాబీలతో కూడా పోటీ పడుతుండేవారు.

సహాబీలకు కూడా  ఇంకా అందకుండా ఉన్న ఏమైనా బోధనలుంటే వాటిపై కూడా అమలు చేసేసి ఆచరణలో వారికన్నా ముందుండడానికి పోటీ పడేవారు.

తాబయీన్ లలో ప్రఖ్యాతులైన అబూ ముస్లిం ఖౌలానీ వారు  దైవ ప్రవక్త (స)ను అనుసరించడంలో కేవలం సహాబీలు మాత్రమే అందరికన్నా ముందుండడాన్ని ఊహించలేకపోయేవారు, ప్రవక్త (స) వారి ఆదేశాలపై అమలు చేయడం ద్వారా వారి పై ప్రేమను నిరూపించుకోవడంలో సహాబీలతో పోటీపడేవారు.

తాబయీలు అనేవారు సహాబాల తరువాతి వారు, అయినా కూడా ప్రవక్త (స) వారిని అనుసరించడంలో, వారి పట్ల ప్రేమ కలిగి ఉండడంలో సాహాబీలు మాత్రమే ముందుండదాన్ని వారు అంగీకరించేవారు కాదు, వారికి కూడా గట్టి పోటీనివ్వడానికి ప్రయత్నించేవారు.

ముహమ్మద్ (స) వారి అనుచరులు మాత్రమే మా అందరి కన్నా ముందుండాలనుకుంటున్నారా, దైవసాక్షిగా మేము వారికి గట్టి పోటీనిస్తాము, వారి వెనుక కూడా చాలా గట్టివారున్నారని వారు తెలుసుకుంటారు.

సద్ సంకల్పం మరియు పుణ్యార్జనా ఉద్దేశంతో కూడిన పోటీ యొక్క అర్ధాన్ని వారు బాగా అర్ధం చేసుకున్నారు, ధర్మం పై అమలు చేయడం అనేది కేవలం కొందరు ప్రత్యేక వ్యక్తులకు మాత్రమే పరిమితమైన విషయం కాదు, ఎవరు కోరుకుంటే వారు పోటీపడి ఇతరులకన్నా ఎక్కువగా పుణ్యాలు దక్కించుకోవచ్చు.

వారు ఇంకా ఇలా సెలవిచ్చారు: మీతో ఎవరైనా ప్రాపంచిక విషయాలో పోటీకి దిగుతుంటే గనక మీరు వారికి ధర్మంలో పోటీ ఇవ్వండి, కుదిరితే ఈ విషయంలో ఎవరూ కూడా మీ పై గెలవకుండా చూసుకోండి.

ప్రవక్త (స) వారి సున్నతు చిన్నదైనా, పెద్దదైనా ప్రతి ఒక్క దానిపై అమలు చేయడానికి వారు ప్రయత్నించేవారు.

ఇమామ్ అహ్మద్ (ర) వారు ఇలా సెలవిస్తున్నారు: నేను పొందుపరచిన ప్రతి ఒక్క హదీసు పై నేను అమలు చేశాను, మహనీయ ప్రవక్త (స) వారు హిజామా (కప్పింగ్) చేయించుకున్నపుడు ఆ హిజామా చేసిన వ్యక్తికి ఒక దీనారు డబ్బులు ఇచ్చారని నాకు తెలిసినపుడు నేను కూడా హిజామా చేయించున్నపుడు ఒక దీనారు ఇచ్చాను.

మరో చోట ఇమామ్ అహ్మద్ వారు ఇలా సెలవిచ్చారు: 'మీరు చేసే ప్రతి పనిని ప్రవక్త(స) ఆదేశాల అనుసారంగానే చేయడానికి ప్రయత్నించండి, చివరికి తల గొరుకుకోవాలనుకున్నా కూడా దానికి సంబంధించి ఏమైనా మార్గదర్శకం హదీసు లో ఉన్నదేమో చూడండి. ఇలా చేయాలన్న తపన మిమ్మల్ని ధార్మికంగా పరిపూర్ణతను చేకూరుస్తుంది'.

ఇమామ్ నవవి వారు ఇలా సెలవిస్తున్నారు :

ప్రవక్త (స) వారి రూపాన్నే గనక మీరు గమనిస్తే వారు చాలా అందమైన వ్యక్తి, వారి సభ్యతా సంస్కారాలను, సద్ప్రవర్తనను పరిశీలిస్తే గనక అందులో వారు అందరికన్నా పరిపూర్ణులు, ప్రజలపట్ల వారి ప్రవర్తనా తీరు అందరినీ సమ్మోహితులను చేసేది, హృదయాలను కదిలించేవిధంగా ఉండి జీవితాలను మార్చివేసేది, మానవాళి పట్ల, ప్రత్యేకించి విశ్వాసుల పట్ల వారు కనబరిచే దయ, కరుణలు చూసినపుడు అందులో వారికి వారే సాటి అని మీరు తప్పకుండా గ్రహిస్తారు, నిస్సందేహంగా, ముహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ను ప్రేమించడం అనేది మనకు లభించే ఉత్తమ ఆశీర్వాదాలలో ఒకటి.

ఒక దాసుడు మనస్పూర్తిగా అల్లాహ్ యొక్క అభీష్టానికి అనుగుణంగా వ్యవహరిస్తే అల్లాహ్ అతని మనస్సులో తప్పకుండా దైవప్రవక్త (స) వారి ప్రేమను చిగురింపజేస్తాడు, ప్రవక్త(స) ప్రేమను పొందిన వ్యక్తి వారి మార్గాన్ని అనుసరిస్తూ వారిని తన మార్గదర్శిగా, గురువుగా చేసుకుంటాడు, ఈ క్రమంలో వారి జీవితాన్ని పరిశీలనాత్మకంగా అధ్యయనం చేస్తాడు, దైనందిన జీవితంలో దైవప్రవక్త (స) వారి జీవన విధానం, కుటుంబ సభ్యులు మరియు అనుచరులతో వారు(స) మెలిగే పద్ధతి, వారు చేసే ప్రభావితమైన ఆరాధనల విధానం, ఉన్నతమైన విలువలు పాటించే తీరు, జీవితంలో ఎదురయ్యే సంఘటనలకు స్పందించే రీతి, ఇలా వారి(స)కి చెందిన ప్రతి అంశాన్ని ఆకళింపు చేసుకుని ఆచరణ పరంగా వారి అనుచరుడిగా జీవించడం మొదలుపెడతాడు.

ఇక్కడ నేను ఒక విషయం చెప్పదలుచుకున్నాను: ప్రత్యక్షంగా దైవప్రవక్త (స) తో గడిపే అవకాశం మీరు కోల్పోయి ఉండవచ్చు, కానీ వారి ఆచరణాలను మాత్రం మీరు కోల్పోయి లేరు, ఈ రోజు కూడా వారి

మార్గం, వారి విధానం మీ ముందు సజీవంగా ఉంది. ఈ రోజు కూడా మీరు వారి మాటలు మరియు ఆచరణాలలో భాగం కావచ్చు, ఈ విధానంలో వారితో కలిగి జీవించవచ్చు.

“ఒక రోజును ఎంచుకుని ఆ రోజంతా మీ ప్రియమైన ప్రవక్తతో గడపడం”

ఈ ఆలోచనే ఎంతో అద్భుతం కదా! ప్రవక్తతో గడపడం అంటే: మీరు ఒక రోజును ఎన్నుకుని ఆ రోజంతా ప్రవక్త (స) వారి ఆదేశాలపై, వారి ఆచరణలపై పూర్తిస్థాయిలో అమలు చేయడం అని అర్థం.

ఆ రోజులోని ప్రతి నిమిషాన్ని ప్రవక్త (స) వారి అనుసారంగా ఆచరించినపుడు మీరు ఎంతో సంతృప్తినీ, ఆనందాన్ని పొందుతారు, ఎందుకంటే మీరు అనుసరిస్తున్నది ఈ సృష్టిలోనే అత్యుత్తమమైన వ్యక్తిని కాబట్టి. వారి ఆచరణాలను అనుసరించడం వలన స్వయంగా వారే మనతో ఉన్నారనే అనుభూతి కూడా మనకు కలుగుతుంది, ఒకరోజు ఇలా అమలు చేసినపుడు దాని తరువాత కూడా జీవితంలో అలాగే అనుసరించాలి అనే స్ఫూర్తి మీలో కలుగుతుంది.

గమనిక: అయితే దీనికోసం ఏదైనా ఒక ప్రత్యేక రోజును ఎంచుకోవడం సమంజసం కాదు, దానికి అనుమతి లేదు, మీకు అనుకూలంగా ఉండే ఏ రోజునైనా ఎంచుకోవచ్చు.

ఒక రోజు పూర్తిగా వారి ఆచరణలపై అమలు చేయడానికి ముందు అసలు ప్రవక్త (స) వారు ఎలా ఉండేవారో కూడా మనం ఇక్కడ తెలుసుకుందాము.

# దైవప్రవక్త (స) వారి వర్ణన

దైవప్రవక్త (స) వారి ఎత్తు సగటు ఎత్తు కంటే కొంచెం ఎక్కువగా ఉండేది, మరీ లావుగా లేదా మరీ సన్నగా కాకుండా మధ్యస్తంగా ఉండేవారు, భుజాల మధ్య దూరం ఎక్కువగా ఉండడం వల్ల ఛాతీ విశాలంగా ఉండి చతుర్భుజిగా ఉన్నట్లు అగుపించేది, దృఢమైన శరీర నిర్మాణాన్ని కలిగి ఉండేవారు. కాళ్లు, చేతులు బలిష్టంగా ఉండేవి, అరచేతులు విశాలంగా ఉండేవి, కాలి మడమలు కుంచెం చిన్నవిగా ఉండేవి.

కేశాలు బొత్తిగా అటు ఉంగరాల జుట్టు కాకుండా, మరీ నిటారుగా కాకుండా మదృస్తంగా ఉండి చెవి దిమ్మల వరకూ ఉండేవి. విశాలమైన ముఖము, విశాలమైన కనుపాపలు, పొడవైన కనురెప్పలు కలిగి ఉండేవారు, గడ్డపు వెంట్రుకలు దట్టంగా ఉండేవి.

ప్రవక్త (స) వారు అందరికన్నా అందమైన రూపం కలిగి ఉండేవారు, వారి సుందరమైన ముఖారవిందం లాగే వారి ప్రవర్తన కూడా ఎంతో చక్కదనముతో ఉండేది, వారి గుణగణాలు అందరికంటే మిన్నమైనవి, సుగుణ సంపదలో వారికి వారే సాటిగా ఉండేవారు, శరీరవర్ణం లేత గులాబీ

ఛాయతో కూడిన తెల్లటి ప్రకాశవంతమైన రంగులో, కొద్దిగా గోధుమ వర్ణం కలగలసి స్వచ్ఛమైన వెండితో చేయబడ్డారా అన్నట్లుగా ఉండేవారు.

ఒకసారి మేము జాబిర్ (ర) వారిని దైవ ప్రవక్త (స) వారి మోము గురించి ప్రశ్నించాము, వారి మోము ఖడ్గములా ఉండేదా అని అడిగాము? దానికి వారు : "వారి ముఖము సూర్యుడు లేదా చంద్రుడు ప్రకాశిస్తూ తన దిశలో పయనిస్తున్నట్లుగా ఉండేది" అని సమాధానమిచ్చారు.

అనస్ (ర) వారు ఇలా సెలవిస్తున్నారు: "దైవప్రవక్త (స) వారి దివ్య హస్తాలకన్నా మృదువైన పట్టును గానీ లేదా పట్టువంటి వస్త్రాన్ని గాని నేను ఇప్పటివరకూ స్పర్శించలేదు మరియు ప్రవక్త (స) వారిలోని భిన్నమైన పరిమళాన్ని కస్తూరి మరియు అంబరులో కూడా నేను ఆఘ్రాణించలేదు". ప్రవక్త (స) వారి స్వేదపు బొట్లు ముత్యాలనే భ్రమను కలిగించేవి, వారి స్వేదం ఉత్తమమైన సుగంధద్రవ్యం. సహచరులు వారి స్వేదాన్ని సీసాలో తీసుకుని సుగంధ పరిమళంలా వినియోగించేవారు.

ప్రవక్త (స) వారి గురించిన ఈ సమాచారం షేక్ నాసిరుద్దీన్ అల్బానీ గారి ద్వారా 'సహీహ్' అని నిరూపించబడిన హదీసుల నుండి తీసుకొనబడినది.

# మేల్కోవడం, వదూ మరియు నమాజులోని ఆదర్శం

నిద్రలేవగానే దైవ ప్రవక్త (స) వారు ఈ దుఆ చదివి మిస్వాక్ చేయడం మొదలు పెట్టేవారు.

«الْحَمْدُ للهِ الَّذِي أَحْيَانَا بَعْدَ مَا أَمَاتَنَا وَإِلَيْهِ النُّشُورُ».

“అల్ హందు లిల్లాహిల్లదీ అహ్ యానా బఅదమా అమాతనా వ ఇలైహిన్ నుషూర్”

“అల్లాహ్ కే సర్వస్తుతులు శోభిస్తాయి, ఆయన మమ్ములను మరణింపజేసిన తరువాత తిరిగి బ్రతికించాడు, తిరిగి ఆయన వైపునకే మరలి పోవలసి ఉన్నది”. (బుఖారీ)

కొన్ని సందర్భాలలో ఈ ఖురాను ఆయతుకూడా చదివేవారు:

﴿إِنَّ فِي خَلْقِ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ وَٱخْتِلَٰفِ ٱلَّيْلِ وَٱلنَّهَارِ لَءَايَٰتٍ لِّأُوْلِي ٱلْأَلْبَٰبِ﴾ [سورة آل عمران: ١٩٠].

"నిశ్చయంగా, భూమ్యాకాశాల సృష్టిలో మరియు రేయింబవళ్ళ అనుక్రమం (ఒకదాని తరువాత ఒకటి రావడం మరియు వాటి హెచ్చుతగ్గుల)లో, బుద్ధిమంతుల కొరకు ఎన్నో సూచనలు (ఆయాత్) ఉన్నాయి". (3-190)

"ఇన్న ఫీ ఖల్.ఖిస్సమావాతి వల్ అర్.ది వఖ్.తిలాఫిల్ లైలి వన్నహారి ల ఆయాతి ల్లిఉలిల్ అల్బాబ్"

ఈ దుఆ చదివిన తరువాత పరిపూర్ణంగా వదూ చేసేవారు. కాల కృత్యాలు తీర్చుకోవడానికి ఉపక్రమించేటపుడు ఈ దుఆ చదివేవారు:

«اَللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ اَلْخُبُثِ وَالْخَبَائِثِ».

అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ ఖుబుసి వల్ ఖబాయిస్

"అల్లాహ్ పేరుతో, ఓ అల్లాహ్ నేను దుష్ట జిన్నాతు స్త్రీ పురుషుల నుండి నీ శరణు కోరుతున్నాను". (బుఖారి, ముస్లిం).

బయటకు వచ్చేటప్పుడు ఈ దుఆ చదివేవారు,

«غُفْرَانَكَ».

గుఫ్'రానక

(ఓ అల్లాహ్) నీ మన్నింపు కోరుకుంటున్నాను.

మూత్ర విసర్జన తరువాత శుభ్రపరచుకోవడానికి నీటిని, మరి కొన్ని సందర్భాల్లో మూడు మట్టిరాళ్ళను వినియోగించేవారు, ఒకోసారి ఆ రెండింటినీ వినియోగించేవారు, కాలకృత్యాల కోసం ఎవరూ కనిపించని,

మరుగున ఉన్న ప్రాంతములోకి వెళ్ళేవారు, అత్యంత అరుదుగా తప్ప నిలుచోని మూత్ర విసర్జన చేసేవారు కాదు.

వదూ చేసేటపుడు నీటిని పొదుపుగా నియోగించేవారు, తన రెండుచేతులను మూడు సార్లు కడగడం ద్వారా వదూను ప్రారంభించేవారు, మూడు సార్లు పుక్కిలించేవారు, మూడు సార్లు ముక్కు లోపల కొంత నీరుపోనిచ్చి శుభ్రం చేసుకునేవారు, ఉపవాసంలో ఉంటే తప్ప ముక్కులో నీరు ఎక్కించేటపుడు బాగా లోపలివరకూ నీరు ఎక్కేలా చూడాలని తాకీదు చేసేవారు, ఆ తరువాత మూడు సార్లు ముఖం కడుక్కునేవారు, తల వెంట్రుకలు మొదలయ్యే అంచుల వరకూ నీరు పోనిచ్చేవారు, గడ్డములో వేళ్ళను పోనిచ్చి లోపల తడి తగిలేటట్లు ఖిలాల్ చేసేవారు, ఆ తరువాత చేతి వేళ్ళతో సహా మోచేతుల వరకూ రెండు చేతులను కడుక్కునేవారు, ఆ తరువాత తలకు మసహ్ చేసుకునేవారు, మసహ్ అనగా తన రెండు హస్తాలను తడుపుకుని, వాటితో నదుటి నుండి తల వెనుకభాగం వరకూ వెంట్రుకలను తాకుతూ పోనిచ్చి మళ్ళీ తిరిగి నుదుటి వద్దకు తెచ్చేవారు, ఆ తరువాత తన రెండుచెవుల వెలుపల మరియు లోపల వేళ్ళతో మసహ్ చేసేవారు, ఆ తరువాత తన రెండు కాళ్ళను మడమల పై వరకూ మూడు మూడు సార్లు కడుగుకునేవారు.

మీలో ప్రతిఒక్కరూ వదూ చేసేటపుడు పరిపూర్ణంగా చేయండి అని దైవప్రవక్త (స) వారు బోధించారు.

వదూ అయిన తరువాత ఈ దుఆ చదివేవారు:

«أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ».

“అష్ హదు అన్న లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహు లా షరీక లహూ వ అష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహు”.

ఈ దుఆ విషయంలో ప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చారు: “ఈ దుఆ చదవడంతో అతనికోసం స్వర్గం యొక్క ఎనిమిది ద్వారాలు తెరవబడతాయి, వీటిలో ఏ ద్వారముతోనైనా సరే అతను స్వర్గములో ప్రవేశించవచ్చు”. (ముస్లిం).

ఈ దుఆ తో పాటు ఈ దుఆ కూడా జతచేసేవారు:

«اللهم اجْعَلْنِي مِنَ التَّوَّابِينَ وَاجْعَلْنِي مِنَ الْمُتَطَهِّرِينَ».

“అల్లా హుమ్మజ్ అల్ నీ మినత్త వ్వా బీన వజ్ అల్ని మినల్ ముతతహ్హి రీన్”.

“ఓ అల్లాహ్! నన్ను పశ్చాత్తాపం చెందేవానిగా, పరిశుద్ధతను పాటించే వానిగా. తీర్చిదిద్దు”. (ముస్లిం).

ఒక దాసుడు వదూలో తన ముఖం కడిగేటపుడు కళ్ళతో చేసిన పాపాలు ఆ నీటితోపాటుగా ప్రవహించి వెళ్లిపోతాయి, చివరి నీటి బొట్టు వరకూ అవి ప్రవహించి వెళ్లిపోతాయి, చేతులు కడిగేటపుడు చేతులతో చేసిన పాపాలు, కాళ్ళు కడిగేటపుడు కాళ్లతో చేసిన పాపాలు కడిగివేయబడతాయి, ఇలా ఒక వదూతో ఒక విశ్వాసి తన (చిన్నచిన్న) పాపాల నుండి విముక్తి పొందుతాడు అని ప్రవక్త (స) వారు సెలవిచ్చారు.

దైవప్రవక్త (స) వారు రాత్రిపూట పదకుండు రకాతులు నమాజును ఆచరించేవారు, ఈ నమాజు గురించి ఆయెషా (ర) వారు ఇలా సెలవిచ్చారు: (మొదటి) నాలుగు రకాతుల సుదీర్ఘత, ప్రశాంతత గురించి, వాటి సౌందర్యము గురించి అడగవద్దు, ఆ తరువాత మరో నాలుగు రకాతులు

చదివేవారు, ఈ నాలుగు రకాతుల సుదీర్ఘ నిడివి గురించి మరియు వాటి చక్కదనము గురించి ప్రశ్నించవద్దు, ఆ తరువాత చివరగా మూడు రకాతుల విత్ర్ నమాజు చదివేవారు.

ఒకొకసారి పదమూడు రకాతులు చదివేవారు, ఆ తరువాత నేలపై పడుకుని విశ్రమించేవారు, ముఅద్దిన్ వచ్చి అదాను ఇవ్వడంతో లేచి తేలికపాటి రెండు రకాతులు చదివేవారు, ఫజర్ యొక్క ఈ రెండు సున్నతు రకాతులలో సూరా 'కాఫిరూన్' మరియు సూరా 'ఇఖ్ లాస్' పఠించేవారు. ఒకొకసారి ఈ రెండు రకాతుల తరువాత కుడివైపు తిరిగి పడుకునేవారు (విశ్రమించేవారు). (బుఖారీ).

ముఅద్దిన్ అదాన్ ఇచ్చేటపుడు ఆయన పలికే పదాలనే తిరిగి పలికేవారు, అయితే "హయ్యా అలస్సలా మరియు హయ్యా అలల్ ఫలాహ్" కు చేరినపుడు మాత్రం "లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్" అని అనేవారు (సహీహ్ హదీసు). ఎవరైతే ఈ విధంగా మనస్ఫూర్తిగా అదానుకు జవాబు పలుకుతారో వారు స్వర్గంలో ప్రవేశిస్తారు అని శుభవార్త తెలియజేశారు, అదాన్ తరువాత వారి (స) పై దరూద్ పంపమని ఆదేశించారు. (ముస్లిం).

ప్రవక్త (స) వారు అదాన్ తరువాత ఈ దుఆ చదివారు:

«اللّهُمَّ رَبَّ هَذِهِ الدّعْوَةِ التّامَّة وَالصّلاةِ القَائِمَة آتِ مُحَمَّداً الوَسيلةَ وَالْفَضيلَة وَابْعَـثْه مَقاماً مَحموداً الَّذي وَعَدْتَه».

"అల్లాహుమ్మ రబ్బహాదిహిద్దావతిత్ త్తామ్మతి వస్సలాతిల్ ఖాయిమతి, ఆతి ముహమ్మదనిల్ వసీలత, వల్ ఫదీలత వబ్అథ్ హు మఖామం మహ్'మూదనిల్లదీ వఅత్తహు.

"ఓ అల్లాహ్! ఈ సంపూర్ణ పిలుపుకు, స్థాపించబడే నమాజ్‌కు అధిపతి అయినవాడా! ముహమ్మద్ (స) కు ప్రతిష్ఠాత్మకమయిన స్థానాన్ని (మఖామె మహ్'మూద్) మరియు ఔన్నత్యాన్ని ప్రసాదించు. ఏ ప్రశంసాత్మకమయిన (ఉన్నత) స్థానం (స్వర్గంలో) ప్రసాదిస్తానని నీవు వాగ్దానం చేశావో ఆ స్థానంలో (ఆయన్ని) ప్రతిష్టంపజెయ్యి". (బుఖారీ).

ఎవరైతే ముఅద్దిన్ యొక్క అదాన్ విని దీనిని (రెండవ దుఆ) చదువుతారో వారి పాపాలు మన్నించబడతాయి అని సెలవిచ్చారు.

**أشهد أن لا إله إلا الله وحده لا شريك له وأن محمداً عبده ورسوله رضيت بالله رباً وبمحمد رسولاً وبالإسلام ديناً.**

దుఆ: అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహు లా షరీక లహూ వ అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహు, రజీతు బిల్లాహి రబ్బన్, వబి ముహమ్మదిన్ రసూలన్ వ బిల్ ఇస్లామి దీనా'.

"ఏకైకుడైన అల్లాహ్ తప్ప ఇతర ఆరాధ్య దైవం లేదని, ఆయనకు వేరెవరూ సాటి లేరని మరియు ముహమ్మద్ (స) ఆయన దాసుడు మరియు ప్రవక్త అని సాక్ష్యమిస్తున్నాను. నేను అల్లాహ్ ను నా ప్రభువుగా, ఇస్లాంను నా ధర్మంగా, మరియు ముహమ్మద్ (స) ను నా ప్రవక్తగా మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాను". (ముస్లిం)

నమాజు కోసం మసీదుకు వెళ్ళేటపుడు మార్గంలో ఈ దుఆ చదివేవారు:

**«اللَّهُمَّ اجْعَلْ فِي قَلْبِي نُورًا، وَفِي لِسَانِي نُورًا، وَفِي سَمْعِي نُورًا، وَفِي بَصَرِي نُورًا، وَمِنْ فَوْقِي نُورًا، وَمِنْ تَحْتِي نُورًا، وَعَنْ يَمِينِي نُورًا، وَعَنْ شِمَالِي نُورًا، وَمِنْ أَمَامِي نُورًا، وَمِنْ خَلْفِي نُورًا، وَاجْعَلْ فِي نَفْسِي نُورًا، وَعَظِّمْ لِي نُورًا»**. [صحيح مسلم].

అల్లహుమ్మజ్ అల్ ఫీ ఖల్బీ నూరన్, వ ఫీ లిసానీ నూరన్, వ ఫీ సమ్ ఈ నూరన్, వ ఫీ బిసరీ నూరన్, వ మిన్ ఫౌఖీ నూరన్, వ మిన్ తహ్ తీ నూరన్, వ అన్ యమీనీ నూరన్, వ అన్ షిమాలీ నూరన్, వమిన్ అమామీ నూరన్, వమిన్ ఖల్ఫీ నూరన్, వ అజ్జిమ్ లీ  నూరన్.

“ఓ అల్లాహ్! నా హృదయంలో వెలుగును నింపు, నా నాలుకలో వెలుగును నింపు, నా చెవులలో వెలుగును నింపు, నా కళ్ళలో వెలుగును నింపు. నా పైనుండీ వెలుగును నింపు, నా క్రింది  నుండి వెలుగును నింపు, నా ముందు నుండి వెలుగును నింపు, నా వెనుక నుండి వెలుగును నింపు మరియు నా వెలుగును మరింతగా  పెంచుము”. (ముస్లిం)

చీకటిలో మసీదుకు నడిచి వచ్చేవారు ప్రళయదినం నాడు వెలుతురులో ఉంటారు అని శుభవార్త తెలియజేశారు

దైవప్రవక్త (స) వారు మసీదులో ప్రవేశించేటపుడు కుడికాలితో ప్రవేశించేవారు మరియు ఈ దుఆ చదివేవారు:

أعوذ بالله العظيم وسلطانه القديم من الشيطان الرجيم.

“అఊదు బిల్లాహిల్ అదీమ్ వ సుల్తానిహిల్ ఖదీమ్ మినష్.షైతా నిర్రజీం”

“బహిష్కృత షైతాను బారి నుండి సర్వోన్నతుడైన అల్లాహ్ మరియు ఆయన అనంత ప్రాచీన అధికారశక్తి యొక్క శరణులోకి వస్తున్నాను”. (అబూ దావూద్).

మసీదులో ప్రవేశించేటపుడు ఈ దుఆ కూడా చదివేవారు:

بسم الله والسلام على رسول الله اللهم اغفر لي ذنوبي وافتح لي أبواب رحمتك.

"బిస్మిల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహి అల్లాహుమ్మగ్ ఫిర్ లీ దునూబీ వఫ్ తహ్ లీ అబ్వాబ రహ్మతిక".

"అల్లాహ్ యొక్క నామముతో (ప్రవేశిస్తున్నాను), మరియు అల్లాహ్ యొక్క ప్రవక్త పై శాంతి కురియుగాక, ఓ అల్లాహ్ నా పాపాలను మన్నించు మరియు నా కొరకు నీ కారుణ్య ద్వారాలు తెరచి ఉంచు". (ఇబ్ను మాజా )

మస్జిదు నుండి బయటకు వచ్చేటపుడు ఈ దుఆ చదివేవారు:

**بسم الله والصلاة والسلام على رسول الله، اللهم إني أسألك من فضلك، اللهم اعصمني من الشيطان الرجيم**

బిస్మిల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహి, అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక మిన్ ఫద్ లిక. అల్లాహుమ్మ ఆశింనీ మినష్.షైతా నిర్రజీం.

అల్లాహ్ యొక్క నామముతో (ప్రవేశిస్తున్నాను), అల్లాహ్ యొక్క ప్రవక్త పై కారుణ్యాలు మరియు శాంతి కురియుగాక, ఓ అల్లాహ్! నేను నీ అనుగ్రహాలను కోరుతున్నాను, ఓ అల్లాహ్! బహిష్కృత షైతాను నుండి నువు నన్ను రక్షించు. (ఇబ్ను మాజా).

# నమాజుకు సంబంధించి ప్రవక్త (స) వారి ఆదర్శం

నమాజు అనేది ప్రవక్త (స) వారి కళ్ళకుచల్లదనం కలిగించే మార్గంగా, విపత్కర సమయాల్లో స్వాంతన చేకూర్చే సాధనంగా ఉండేది, నమాజుకు సిద్ధమయ్యేటపుడు పళ్లను మిస్వాకు (పంటిపుల్ల) తో తోముకునేవారు, నమాజు చదివేటపుడు ఏదైనా వస్తువును తన ముందు అడ్డుగా (సుత్ర) పెట్టుకునే వారు, ఇతరుల వల్ల నమాజులో అంతరాయం కలగకుండా ఉండడానికి ఒకోసారి తన బల్లెమును కూడా అడ్డుగా ఉంచేవారు, ఇతరులు ముందు నుండి వెళ్లడానికి స్థలము వదలకూడదు అని సెలవిచ్చారు.

ఖిబ్లా దిశవైపు తిరిగి (అల్లాహు అక్బర్) అంటూ నమాజును ఆరంభించేవారు, తన రెండు చేతులను చెవి కమ్మలు మరియు భుజాల మధ్య దాకా వచ్చేటట్లు పైకి ఎత్తేవారూ, ఆసమయంలో వారి చేతివేళ్ళు తిన్నగా తెరచి ఉండేవి, ఆ తరువాత తన కుడి అరచేయిని ఎడమ చేయిపై ఉంచి ఛాతీ పై ఉంచేవారు, (నమాజులో ఈ విధంగా చేతులు కట్టుకునే వారు), నమాజులో తన దృష్టిని సాష్టాంగం చేసే చోట ఉంచేవారు, నమాజు అయెంత వరకూ అక్కడనుండి దృష్టిని మరల్చేవారు కాదు. (ఈ హదీసును బైహఖీ మరియు హాకిమ్ ఉల్లేఖించారు, అల్బానీ వారు దీనిని సహీహ్ అని నిర్ధారించారు)

ఆ ఆతరువాత ఈ దుఆ చదివేవారు:

«اللَّهُمَّ بَاعِدْ بَيْنِي وَبَيْنَ خَطَايَايَ كَمَا بَاعَدْتَ بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ، اللَّهُمَّ نَقِّنِي مِنْ خَطَايَايَ كَمَا يُنَقَّى الثَّوْبُ الأَبْيَضُ مِنَ الدَّنَسِ، اللَّهُمَّ اغْسِلْنِي مِنْ خَطَايَايَ بِالْمَاءِ وَالثَّلْجِ وَالْبَرَدِ». [صحيح البخاري]

"ఓ అల్లాహ్! నాకూ నా పాపాలకు మధ్య తూర్పు పడమరల మధ్య ఉన్నంత దూరాన్ని సృష్టించు, ఓ అల్లాహ్! తెల్లని వస్త్రాన్ని మురికి నుండి శుభ్రపరచినట్లు నన్ను కూడా పాపాల నుండి శుభ్రపరచు. ఓ అల్లాహ్ నా పాపాలను నీటితో, మంచుతో, వాడగళ్లతో శుభ్రపరచు. (బుఖారీ, ముస్లిం)".

ఆ తరువాత షైతాను నుండి శరణు వేడుకుంటూ అల్లాహ్ తో ఇలా వేడుకునేవారు:

«أَعُوذُ بِاللهِ السَّمِيعِ الْعَلِيمِ مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ، مِنْ هَمْزِهِ وَنَفْخِهِ وَنَفْثِهِ». [صحيح أبي داود للألباني].

'అఊజు బిల్లాహిస్స మీఉల్ అలీం మినష్.షైతా నిర్రజీం మిన్ హామజిహీ వ నఫఖిహీ వ నఫసిహీ'

"సర్వం వినేవాడైన, సర్వ జ్ఞానము కలిగిన అల్లాహ్'ను బహిష్కృతుడైన షైతాను బారి నుండి, వాని చెడు ప్రేరేపణల నుండి, వాని వేగంగా ఊదడం నుండి మరియు వాని నెమ్మదిగా ఊదడం నుండి నీ శరణు వేడుచున్నాను". (ఇబ్ను మాజా (సహీహ్)).

ఆ తరువాత మెల్లిగా "బిస్మిల్లాహి రహ్మాను ర్రహీమ్" అనేవారు.

సూరా ఫాతిహా చదివినపుడు ఒక్కో ఆయతుని విడమరచి చదివేవారు, ప్రతి

రెండు ఆయతుల మధ్య కొంత విరామం ఇచ్చి చదివేవారు, చివరివరకూ ఇలాగే చదివేవారు, 'మద్' ఉన్న చోట దీర్ఘంగా చదివేవారు, సూరా ఫాతిహా చదవడం పూర్తి చేసిన తరువాత వినిపించేటట్లు దీర్ఘంగా ఆమీన్ అని చెప్పేవారు. మనం చెప్పే ఆమీన్ దైవ దూతలు కూడా చెప్పే ఆమీనుతో సరిపోలితే గత పాపాలన్నీ క్షమించివేయబడతాయని సెలవిచ్చారు.

సూరా ఫాతిహా తరువాత ఫజర్ నమాజులో 'తివాలే ముఫస్సల్' (సూరా ఖాఫ్ నుండి సూరా ముర్సలాత్ వారకు ఉన్న) సూరాలు చదివేవారు, ఈ సూరాల్లో అరవై నుండి నూరు ఆయతుల వరకూ చదివేవారు, కొన్ని సార్లు ఇవి కాకుండా వేరే సూరాలు కూడా చదివేవారు, శుక్రవారం రోజున ఫజర్ నమాజులోని మొదటి రకాతులో (సూరా సజ్దా) మరియు రెండవ రకాతులో సూరా దహర్ (ఇన్సాన్) చదివేవారు.

జొహర్ నమాజులోని మొదటి రకాతులో దాదాపు ముప్పై ఆయతులు, రెండవ రకాతులో ఇరవై ఐదు ఆయతులు చదివేవారు, లేదా వాటిలో సగం చదివేవారు, దొహోర్ మరియు అసర్ లోని చివరి రెండు రకాతులలో కేవలం సూరా ఫాతిహా మాత్రమే చదివేవారు, ఈ నమాజులలో బయటకు వినిపించకుండా చదివినా కూడా మధ్యలో కొన్ని ఆయతులు చిన్నగా వినిపించేవి.

మగ్రిబ్ లో ఒకోసారి ఖిసారే ముఫస్సల్ (సూరా 'దుహా' నుండి సూరా 'నాస్' కు మధ్య ఉన్న సూరాలు), కొన్నిసార్లు ఇవి కాకుండా సూరా 'తూర్' మరియు సూరా 'ఆరాఫ్' చదివేవారు, ఇషా నమాజులో ఔసాతే ముఫస్సల్ ('అమ్మ యతసాఆలూన్' లేదా 'బురూజ్' నుండి సూరా 'దుహా' వరకు ఉన్న సూరాలు) చదివేవారు.

చదవడం పూర్తి అయిన తరువాత తన రెండు చేతులను పైకి ఎత్తుతూ (రఫ్'ఉల్' యద్దైన్) అల్లాహు అక్బర్ అని, ఆ తరువాత అరచేతులను తన రెండు మోకాళ్ళపై ఉంచి రుకూ చేసేవారు, ఆ సమయంలో మోకాళ్ళను అరచేతులతో పూర్తిగా కప్పి ఉండేటట్లు ఉంచేవారు, చేతి వేళ్ళను పరచి ఉంచేవారు, ఆ సమయంలో తన రెండు మోచేతులను వంచి ఉంచేవారు, రుకూలో తన వీపును సమాంతరంగా ఉండేటట్లు వంచి ఉంచేవారు, తలను పూర్తిగా పైకి గానీ పూర్తిగా క్రిందికి గానీ ఉంచకుండా సమతుల్యంగా ఉంచేవారు.

రుకూలో మూడు లేదా అంతకంటే ఎక్కువ సార్లు:

«سُبْحَانَ رَبِّيَ الْعَظِيمِ».

"సుబ్'హాన రబ్బీ అల్ అజీమ్"

అని చెప్పేవారు, ఒకోసారి ఇవి కూడా వాటితోపాటు జతచేసేవారు:

«سُبُّوحٌ قُدُّوسٌ رَبُّ الْمَلَائِكَةِ وَالرُّوحِ».

సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్రూహ్.

(అల్లాహ్) పరిశుద్ధుడు, పవిత్రుడు, దైవదూతలు మరియు జిబ్రయీలు యొక్క ప్రభువు (ముస్లిం).

«سُبْحَانَكَ اللَّهُمَّ رَبَّنَا وَبِحَمْدِكَ، اللَّهُمَّ اغْفِرْ لِي».

"సుబ్ హానక అల్లాహుమ్మ రబ్బనా వబి హందిక అల్లాహుమ్మగ్ ఫిర్లీ"

"ఓ అల్లా నీవు ఎంతో పరిశుద్ధునివి, పవిత్రునివి, ఓ మా ప్రభువా! నీకే సర్వ స్తోత్రములు, ఓ అల్లాహ్! నన్ను క్షమించు". (బుఖారీ)

అని కూడా చెప్పేవారు, రుకూలో పలు సార్లు ఈ దుఆను చదివేవారు.

"ప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చాడు: వినండి! రుకూ మరియు సాష్టాంగాలలో ఖురాను చదవడం నుండి నన్ను వారించబడినది, కావున రుకూలో అల్లాహ్ యొక్క ఔన్నత్యాన్ని కొనియాడండి (సుబ్'హాన రబ్బీ అల్ అజీమ్) మరియు సజ్దా లో అయినంతగా దుఆలు కూడా చేయండి, ఈ స్థితిలో దుఆలు స్వీకరింపబడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి". (ముస్లిం)

(గమనిక: ఫరద్ నమాజులలో చదివే దుఆలు అరబీ భాషలోనే ఉండాలి, నమాజులో దుఆ చేయాలనుకుంటే అరబీ భాషలోనే చేయాలి, భాష రాకుంటే దైవప్రవక్త (స) ద్వారా నిరూపితమైన అరబీ దుఆలనే నేర్చుకుని చదవాలి, ఎవరైనా నమాజులలో తమ సొంత భాషలలొ దుఆ చేయాలనుకుంటే ఫరద్ నమాజులలో అనుమతి లేదు, అయితే నఫిల్ నమాజులలోని సజ్దా, రుకూ లలో తమ సొంత భాషలలొ దుఆ చేయవచ్చు అని ధర్మపండితులు సెలవిచ్చారు. అలాగే నమాజు కాకుండా కేవలం దుఆ కోసమే సజ్దా చేసి కూడా సొంత భాషలో దుఆ చేసుకోవచ్చు).

ఆ తరువాత "సమిఅల్లాహు లిమన్ హమిదాహు" అంటూ తన వీపును పైకి ఎత్తేవారు, ఇలా నిలబడేటపుడు తన రెండు చేతులను తనకు సమాంతరంగా పైకి ఎత్తేవారు, పూర్తిగా నుంచున్న తరువాత "రబ్బనా వ లకల్ హంద్" లేదా "రబ్బనా లకల్ హంద్"

«رَبَّنَا وَلَكَ الْحَمْدُ».

('వ' లేకుండా) అని పలికేవారు.

దైవ ప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చారు: ఇమాము "సమిఅల్లాహు లిమన్ హమిదాహు" అన్నప్పుడు మీరు

«رَبَّنَا وَلَكَ الْحَمْدُ».

'రబ్బనా వ లకల్ హంద్' ఓ నా ప్రభువా! ఎనలేని స్తుతులు నీ కోసమే అని అనండి. మీరు చెప్పే ఈ వాఖ్యాలు దైవ దూతలు కూడా చెప్పే అదే వాఖ్యాలతో సరిపోలితే మీ గత పాపాలన్నీ క్షమించివేయబడతాయి అని సెలవిచ్చారు.

ఒకసారి ప్రవక్త (స) సహచరుల్లో ఒకరు దీనితో పాటు

« حمداً كثيراً طيباً مباركاً فيه».

"హందన్, కసీరన్, తయ్యిబన్, ముబారకన్, ఫీహ్".

'మరిన్ని స్తుతులు, పవిత్రమైనవి, శుభాలు కలిగినవీనూ'

అని అదనంగా చెప్పారు. దానిని దైవ ప్రవక్త (స) వారు సమ్మతించారు, అదనంగా చెప్పిన ఈ వాఖ్యము గురించి ఇలా సెలవిచ్చారు: "ఈ వాఖ్యాన్ని అందరికన్నా ముందుగా తామే అందుకోవాలని ముప్పై కన్నా ఎక్కువ దైవదూతలు పోటీ పడ్డారు" (బుఖారీ).

ఒకోసారి మరో దుఆను అదనంగా చదివేవారు:

«مِلْءَ السَّمَوَاتِ وَالأَرْضِ، وَمِلْءَ مَا شِئْتَ مِنْ شَيْءٍ بَعْدُ». [صحيح مسلم].

"మిల్ అస్'సమావాతి వ మిల్అల్ అర్'ది వమా బైనహుమా వ మిల్అ మా షీత మిన్ షైఇన్ బాదు".

"ఆకాశాల నిండుగా, భూమి నిండుగా, మరియు వాటి మధ్య ఉన్న వాటి నిండుగా, ఆ తర్వాత నీవు తలచిన వాటన్నింటి నిండుగా (స్తోత్రములన్నీ నీ కొరకే)". (ముస్లిం)

ఆ తరువాత "అల్లాహు అక్బర్" అని పలుకుతూ సాష్టాంగంకోసం వంగే వారు, తన నుదురు మరియు ముక్కును నేలకు ఆనించేవారు, చేతులను తన రెండు అరచేతులపై ఆనించి బయటి వైపు చాచేవారు, ఆ సమయంలో చేతి వేళ్ళను దగ్గరగా చేర్చి వాటిని ఖిబ్లా దిశగా ఉంచేవారు, తన రెండు అరచేతులను మోకాళ్ళకు సమాంతరంగా ఉంచేవారు, లేదా కొన్ని సార్లు తన చెవులకు సమాంతరంగా ఉంచేవారు, మోకాళ్ళు మరియు పాదాల వేళ్ళను నేలకు ఆనించినపుడు పాదాల వేళ్ళను ఖిబ్లా దిశ వైపు వంచి ఉంచేవారు. తన రెండు తొడలను దగ్గరగా ఉంచేవారు, అలాగే కాళ్ళు కూడా దగ్గరగా ఉండేవి, తొడలు కడుపుకు దగ్గరగా ఉండేవి, మరియు తన రెండు మోచేతులను పక్కలకు పరిచి ఉంచేవారు, దానివల్ల వెనుక నుండి వారి చంకలలోని తెల్లదనం కనిపించేది.

సజ్దాలో మూడు సార్లు:

«سُبْحَانَ رَبِّيَ الأَعْلَى». [صحيح البخاري]

"సుబ్'హాన రబ్బీ అల్ ఆలా" చెప్పేవారు ఒకోసారి ఎక్కువ సార్లు కూడా చెప్పేవారు.

«اللَّهُمَّ اغْفِرْ لِي ذَنْبِي كُلَّهُ: دِقَّهُ وَجِلَّهُ، وَأَوَّلَهُ وَآخِرَهُ، وَعَلاَنِيَتَهُ وَسِرَّهُ». [صحيح مسلم].

"అల్లాహుమ్మగ్ ఫిర్ లీ దంబీ కుల్లాహు, దిక్కహు, వ జిల్లాహు, వ అవ్వలహూ, వ ఆఖిరాహు, వ ఆలానియతహూ, వ సిర్రహూ".

"ఓ అల్లాహ్ నా ప్రతి అపరాధాన్నీ క్షమించు, అది చిన్నదైనా, పెద్దదైనా, మొదటిదైనా, చివరిదైనా, బహిరంగమైనదైనా, రహస్యమైనదైనా". (ముస్లిం)

«اللَّهُمَّ لَكَ سَجَدْتُ، وَبِكَ آمَنْتُ، وَلَكَ أَسْلَمْتُ، سَجَدَ وَجْهِي لِلَّذِي خَلَقَهُ وَصَوَّرَهُ، وَشَقَّ سَمْعَهُ وَبَصَرَهُ، تَبَارَكَ اللهُ أَحْسَنُ الْخَالِقِينَ». [صحيح مسلم]

"అల్లాహుమ్మ లక సజత్తు వబిక ఆమంతు వలక అస్లంతు, సజద వజ్ హియ లిల్లజీ ఖలఖహు వ సవ్వరహు వషక్క సమ్అహు వ బసరహు, తబారకల్లాహు అహ్సనుల్ ఖాలిఖీన్".

"ఓ అల్లాహ్! నీ కోసమే నేను సాష్టాంగం చేసాను. నిన్నే విశ్వసించాను. నీ విధేయతనే పాటించాను. నన్ను సృష్టించి, నా ముఖాన్ని అందంగా తీర్చిదిద్ది, వినే మరియు చూసే అవయవాలను వెలికి తీసినవాని కొరకై నా ముఖము సాష్టాంగం చేసినది. అత్యోత్తమ సృష్టికర్త అయిన అల్లాహ్ ఎనలేని శుభాలు కలవాడు". (ముస్లిం),

«اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِرِضَاكَ مِنْ سَخَطِكَ، وَبِمُعَافَاتِكَ مِنْ عُقُوبَتِكَ، وَأَعُوذُ بِكَ مِنْكَ، لاَ أُحْصِي ثَنَاءً عَلَيْكَ، أَنْتَ كَمَا أَثْنَيْتَ عَلَى نَفْسِكَ». [صحيح مسلم].

"అల్లాహుమ్మ ఇన్నీ అఊదు బిరిదాక మిన్ సఖతిక, వ అఊదు బిముఆఫాతిక మిన్ ఉఖూబతిక వ అఊదుబిక మిన్క, లా ఉహ్'సీ సనాఅన్ అలైక అంత కమా అస్'నైత అలా నఫ్సిక".

"ఓ అల్లాహ్! నీ అప్రసన్నతకు బదులు నీ ప్రసన్నత శరణు కోరుతున్నాను, నీ శిక్ష నుండి నీ క్షమాపణ శరణు కోరుతున్నాను, నీ (ఆగ్రహం) నుండి నీ శరణే కోరుకుంటున్నాను, నిన్ను నీవు పొగిడిన రీతిలో నేను నిన్ను పూర్తిగా

పొగడలేను. నీవు అలాగే ఉన్నావు ఎలాగైతే నిన్ను నీవు పొగిడినావో". (తిర్మిదీ 3-180, ఇబ్ను మాజ 1-194).

సజ్దా విషయంలో ప్రవక్త (స) వారు ఇలా తెలియజేశారు "దాసుడు సాష్టాంగ స్థితిలో అల్లాహ్ కు అత్యంత సమీపంలో ఉంటాడు, కావున సజ్దాలో ఎక్కువ దుఆ చేయండి".

ఆ తరువాత 'అల్లాహు అక్బర్' అంటూ సజ్దా నుండి తలను పైకెత్తేవారు, నిటారుగా కూర్చునేవారు, కూర్చునేటపుడు తన ఎడమకాలును పరచి దాని పై కూర్చునేవారు, తన కుడి పాదాన్ని వేళ్లపై నిటారుగా ఉంచేవారు, ఆ పాదం యొక్క వేళ్ళను ఖిబ్లాదిశ వైపు ఉంచేవారు, తన రెండు అరచేతులను తొడలపై లేదా మోకాళ్లపై ఉంచేవారు, ఆ తరువాత ఈ దుఆ చదివేవారు.

«رَبِّ اغْفِرْ لِي، وَارْحَمْنِي، وَاجْبُرْنِي، وَارْفَعْنِي، وَاهْدِنِي، وَعَافِنِي، وَارْزُقْنِي». [صحيح أبي داود والترمذي للألباني].

"అల్లాహుమ్మగ్'ఫిర్లీ ,వర్ హమ్నీ, వహ్ దినీ, వజ్ బుర్నీ, వ ఆఫినీ, వర్'జుక్'నీ, వర్ ఫఅనీ".

"ఓ అల్లాహ్! నన్ను క్షమించు, కరుణించు, నాకు సన్మార్గం వైపు మార్గదర్శకం చేయి, నా నష్టాన్ని పూడ్చు, నాకు ఆరోగ్యాన్ని ప్రసాదించు, మంచి ఉపాధి మరియు ఉన్నత స్థానాన్ని ప్రసాదించు". (తిర్మిదీ 1-90, ఇబ్ను మాజ 1-148).

కొన్ని సార్లు ఈ దుఆ చదివేవారు:

«رَبِّ اغْفِرْ لِي، رَبِّ اغْفِرْ لِي». [صحيح ابن ماجه للألباني].

రబ్బిగ్ ఫిర్లీ రబ్బిగ్ ఫిర్లీ నా ప్రభువా నన్ను క్షమించు, నా ప్రభువా నన్ను క్షమించు. (ఇబ్ను మాజా).

రెండు సజ్దాల మధ్య ఎక్కువ సేపు కూర్చునేవారు, ఈ సమయం దాదాపు సజ్దా చేసిన సమయంతో సమానంగా ఉండేది, ఆ తరువాత రెండో సజ్దా చేసేవారు, రెండవ సజ్దాలో కూడా మొదటి సజ్దా మాదిరిగానే చేసేవారు, సజ్దా పూర్తయిన తరువాత రెండవ రకాతు కోసం నుంచునేవారు.

తషహ్హుద్ లో కూర్చున్నపుడు తన అరచేతిని కుడి తొడపై లేదా మోకాలిపై ఉంచేవారు, చూపుడి వేలును ఖిబ్లాదిశ వైపు చూపుతూ దానిని కదిలించేవారు, ఆ సమయంలో తన దృష్టిని ఆ చూపుడి వేలిపై ఉంచేవారు, మిగితా వెళ్లన్నీ మడచి ఉండేవి, ఒకోసారి మధ్య వేలును మరియు బొటన వెలును కలిపి వృత్తంగా ఉంచేవారు.

తన ఎడమ అరచేతిని తన ఎడమ తొడపై లేదా మోకాలిపై ఉంచేవారు, ఆ సమయంలో వేళ్లన్నీ పరచి ఉండి మోకాలును కప్పి ఉండేవి. 'తషహ్హుద్' లో ఈ రెండు విధాలలో ఏదో ఒక విధానంలో కూర్చునే వారు.

**«التَّحِيَّاتُ لله، وَالصَّلَوَاتُ، وَالطَّيِّبَاتُ، السَّلاَمُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ الله وَبَرَكَاتُهُ، السَّلاَمُ عَلَيْنَا وَعَلَى عِبَادِ الله الصَّالِحِينَ، أَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ الله، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ»**. [صحيح البخاري].

"అత్తహియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యిబాతు అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహు అస్సలాము అలైనా వ అలా ఇబాదిల్లాహిస్సాలిహీన్, అష్ హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు వ అష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు".

“సకల శరీర సంబంధమైన, ధన సంబంధమైన మరియు నోటి సంబంధమైన ఆరాధనలు అల్లాహ్ కు మాత్రమే. ఓ ప్రవక్తా! అల్లాహ్ యొక్క శాంతి, కారుణ్యాలు మరియు శుభాలు నీపై కురియుగాక! అలాగే మా పైనా మరియు సద్వర్తనులైన అల్లాహ్ దాసుల పైనా కురియుగాక. అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడని నేను సాక్ష్యమిస్తున్నాను ముహమ్మద్ (స) అల్లాహ్ దాసుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను”. (బుఖారీ, ముస్లిం).

ఆ తరువాత తనకోసం దరూద్ చదివేవారు.

«اللَّهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ، كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيْمَ وَعَلَى آلِ إِبْرَاهِيْمَ، إِنَّكَ حَمِيدٌ مَّجِيدٌ. اللَّهُمَّ بَارِكْ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ، كَمَا بَارَكْتَ عَلَى إِبْرَاهِيْمَ وَعَلَى آلِ إِبْرَاهِيْمَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ». [صحيح البخاري]

‘అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదివ్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదివ్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్'త అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్’. (బుఖారీ)

‘ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు ముహమ్మద్ కుటుంబీకులపై శాంతిని కురిపించు ఎలాగైతే నీవు ఇబ్రాహీము మరియు ఇబ్రాహీము కుటుంబీకులపై శాంతిని కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు’.

ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు ముహమ్మద్ కుటుంబీకులపై

శుభాలు కురిపించు. ఎలాగైతే నీవు ఇబ్రాహీము మరియు ఇబ్రాహీము కుటుంబీకులపై శుభాలు కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు. (బుఖారి).

దైవ ప్రవక్త వారు మూడవ రకాతు కోసం నుంచునేటపుడు 'అల్లాహు అక్బర్' అని అనేవారు మరియు తన రెండు చేతులను ఎత్తేవారు, చివరి తషహ్హుద్ లో కూడా మొదటి తషహ్హుద్ మాదిరిగానే చేసేవారు, తషహ్హుద్ లో కూర్చున్నపుడు తన కుడి కాలును కాలి వేళ్లపై నిటారుగా ఉంచేవారు మరియు ఎడమ కాలును ఎడమ తొడ కింద ఉంచేవారు.

తషహ్హుద్ లో నాలుగు విషయాలనుండి కూడా శరణు వేడుకుంటూ ఈ దుఆ చదవమని బోధించారు:

«اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ عَذَابِ جَهَنَّمَ، وَمِنْ عَذَابِ الْقَبْرِ، وَمِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ، وَمِنْ فِتْنَةِ الْمَسِيحِ الدَّجَّالِ». [صحيح مسلم].

"అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మిన్ అజాబిల్ ఖబ్రి వమిన్ అజాబిన్నారి వమిన్ ఫిత్నతిల్ మహ్'యా వల్ మమాతి వమిన్ ఫిత్నతిల్ మసీహిద్దజ్జాల్".

ఓ అల్లాహ్! నేను సమాధి శిక్ష నుండి, నరకయాతన నుండి, జీవన్మరణాల పరీక్షల నుండి మరియు మసీహిద్దజ్జాల్ పరీక్ష యొక్క కీడు నుండీ నీ శరణు కోరుతున్నాను. (బుఖారీ).

ఆ తరువాత వారు తోచిన దుఆలు చేసేవారు, ప్రవక్త (స) వారు అబూ బక్ర్ (ర) వారిని ఈ దుఆ కూడా చదవమని బోధించారు:

«اللَّهُمَّ إِنِّي ظَلَمْتُ نَفْسِي ظُلْمًا كَثِيرًا، وَلاَ يَغْفِرُ الذُّنُوبَ إِلاَّ أَنْتَ، فَاغْفِرْ لِي مَغْفِرَةً مِنْ

عِنْدِكَ، وَارْحَمْنِي، إِنَّكَ أَنْتَ الْغَفُورُ الرَّحِيمُ». [صحيح البخاري]

"అల్లాహుమ్మ ఇన్నీ జలమ్తు నఫ్సీ జుల్మన్ కసీరవ్ వలా యగ్ ఫిరుజ్జునూబ ఇల్లా అంత ఫగ్ఫిర్లీ మగ్ఫిరతమ్ మిన్ ఇందిక వర్ హమ్నీ ఇన్నక అంతల్ గఫూరుర్రహీం".

"ఓ అల్లాహ్! చాలా ఎక్కువగా నా ఆత్మకు నేనే విపరీతంగా అన్యాయము చేసు కున్నాను, నీవు తప్ప నా పాపములను క్షమించేవాడెవ్వడూ లేడు, కనుక నీ ప్రత్యేక క్షమాగుణంతో నన్ను క్షమించు మరియు నన్ను కరుణించు". (బుఖారీ).

ప్రతి నమాజు తరువాత ఈ దుఆ చదవమని మఆజ్ (ర) వారిని ఉపదేశించారు:

«اللَّهُمَّ أَعِنِّي عَلَى ذِكْرِكَ وَشُكْرِكَ وَحُسْنِ عِبَادَتِكَ». [صحيح أبي داود للألباني].

"అల్లాహుమ్మ అఇన్నీ అలా జిక్రిక వ షుక్రిక వ హుస్ని ఇబాదతిక".

'ఓ అల్లాహ్! నిన్ను స్మరిస్తూ ఉండటానికి నీకు కృతజ్ఞుడనై ఉండటానికి, ఉత్తమమైన రీతిలో నీ ఆరాధన చేయటానికి నాకు సహాయాన్ని అందించు'. (సహీహ్ అల్ ముస్నద్)

తషహ్హుద్ మరియు సలాముకు మధ్య చివరగా ఈ దుఆ చదివేవారు:

«اللَّهُمَّ اغْفِرْ لِي مَا قَدَّمْتُ وَمَا أَخَّرْتُ، وَمَا أَسْرَرْتُ وَمَا أَعْلَنْتُ، وَمَا أَسْرَفْتُ، وَمَا أَنْتَ أَعْلَمُ بِهِ مِنِّي، أَنْتَ الْمُقَدِّمُ، وَأَنْتَ الْمُؤَخِّرُ، لاَ إِلَهَ إِلاَّ أَنْتَ». [صحيح مسلم].

"అల్లాహుమగ్ ఫిర్ లీ మా ఖద్దమ్ తు, వమా అఖ్ఖర్ తు, వమా అస్రర్ తు,

వమా ఆలన్తు, వమా అస్రఫ్ తు, వమా అంత ఆలము బిహీ మిన్నీ, అంతల్ ముఖద్దిము వ అంతల్ ముఅక్ఖిరు, లాఇలాహ ఇల్లా అంత".

ఓ అల్లాహ్! నా ద్వారా పూర్వం జరిగిపోయిన వాటినీ మరియు జరుగబోయే వాటినీ క్షమించు, మరియు రహస్యంగానూ, బహిరంగంగానూ నా ద్వారా జరిగిపోయిన వాటినీ క్షమించు, అవి నా కంటే ఎక్కువగా నీకే తెలుసు. కేవలం నీవు మాత్రమే ఎవరినైనా ముందుకు పంపగలవు లేదా వెనక్కి తీసుకురాగలవు. కేవలం నీవు మాత్రమే అన్నింటిపై ఆధిపత్యం కలిగి ఉన్నావు. (ముస్లిం)

ఆ తరువాత ప్రవక్త (స) వారు కుడివైపు  అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాహ్ అని తన ముఖాన్ని తిప్పేవారు, వారు అలా తన తలను తిప్పినపుడు వారి చెక్కిలి (చెంప) యొక్క తెల్లదనం (వెనక నుండి) కనిపించేది. అలాగే ఎడమవైపు తిప్పినపుడు ఎడమ చెక్కిలి తెల్లదనం కనిపించేది.

నమాజు పూర్తి అయిన వెంటనే మూడు సార్లు "అస్తగ్ ఫిరుల్లాహ్" అని పలికి ఆ తరువాత ఈ దుఆ చదివేవారు:

«اللَّهُمَّ أَنْتَ السَّلاَمُ، وَمِنْكَ السَّلاَمُ، تَبَارَكْتَ يَا ذَا الْجَلاَلِ وَالإِكْرَامِ». [صحيح مسلم].

'అల్లాహుమ్మ అంతస్సలాం వ మిన్కస్సలాం తబారక్త యా దల్ జలాలి వల్ ఇక్రామ్'.

"ఓ అల్లాహ్! నీవు శాంతి ప్రదాతవు, నీ వద్ద నుండే శాంతి ప్రాప్తిస్తుంది. ఓ వైభవోపేత, గౌరవోన్నతుడా! సకల శుభాలు కలవాడవు నీవే" (ముస్లిం).

ఆ తరువాత ఈ దుఆ చదివేవారు:

«لاَ إِلَهَ إِلاَّ الله وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ. اللَّهُمَّ لاَ مَانِعَ لِمَا أَعْطَيْتَ، وَلاَ مُعْطِيَ لِمَا مَنَعْتَ، وَلاَ يَنْفَعُ ذَا الْجَدِّ مِنْكَ الْجَدُّ». [صحيح البخاري].

"లాఇలాహ ఇల్లల్లాహు వహ్‌ దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్"

"అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వ స్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటి పై అధికారం కలవాడు". (హాసన్ సహీహ్)

"అల్లాహుమ్మ లా మానిఅ లిమా ఆతైత వలా మూతియ లిమా మనఅత వలా యన్ ఫవు దల్ జద్ది మిన్కల్ జద్దు".

'ఓ అల్లాహ్ నీవు ఇవ్వదలిస్తే అడ్డగించే వాడెవ్వడూ లేడు, నీవు ఇవ్వదలచకపోతే దాన్ని ప్రసాదించేవాడెవ్వడూ లేడు. ఏ గొప్పవాని గొప్పతనం నీ వద్ద చెల్లదు, అతనికి అది ఎలాంటి లాభాన్ని చేకూర్చదు'. (ముస్లిం).

«لاَ إِلَهَ إِلاَّ الله وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ. وَلاَ حَوْلَ وَلاَ قُوَّةَ إِلاَّ بِالله. لاَ إِلَهَ إِلاَّ الله، وَلاَ نَعْبُدُ إِلاَّ إِيَّاهُ، لَهُ النِّعْمَةُ وَلَهُ الْفَضْلُ وَلَهُ الثَّنَاءُ الْحَسَنُ، لاَ إِلَهَ إِلاَّ الله ، مُخْلِصِينَ لَهُ الدِّينَ، وَلَوْ كَرِهَ الْكَافِرُونَ». [صحيح مسلم].

"లాఇలాహ ఇల్లల్లాహు వహ్‌ దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్, లా హౌల వలా ఖువ్వత

ఇల్లా బిల్లాహి లాఇలాహ ఇల్లల్లాహు వలా నఅబుదు ఇల్లా ఇయ్యాహు లహున్ని అ'మతు వలహుల్ ఫజ్లు వలహుస్సనాఉల్ హసను లా ఇలాహ ఇల్లల్లాహు ముఖ్లిసీన లహుద్దీన వలవ్ కరిహల్ కాఫిరూన్'.

"అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వ స్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటి పై అధికారం కలవాడు, అల్లాహ్ ప్రసాదించిన శక్తి సామర్థ్యాలు తప్ప మరేది లేదు. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. ఆయన్ని తప్ప మరెవరినీ ఆరాధించము. అనుగ్రహాలు ఆయనవే. కృపావరములు ఆయనవే. మంచి పొగడ్తలు ఆయనకే సొంతం. ఆయన తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. చిత్తశుద్ధితో మా ఆరాధనలను ఆయనకే అంకితం చేస్తాము. తిరస్కారులకు అది ఎంతగా సహించరానిదైనా సరే (ముస్లిం)".

ఈ దుఆ తరువాత ఇది కూడా సిఫార్సు చేశారు.

«رَبِّ قِنِي عَذَابَكَ يَوْمَ تَبْعَثُ عِبَادَكَ». [صحيح مسلم].

అల్లాహుమ్మ ఖినీ అజాబాక యవ్'మ తుబ్'అసు ఇబాదక.

"ఓ అల్లాహ్, నీ దాసులను నువు మరలా లేపిన రోజున నీ శిక్ష నుండి నన్ను కాపాడు". (ముస్లిం)

ప్రతి నమాజు తరువాత 'సుబ్ హానల్లాహ్' 33 సార్లు 'అల్హందులిల్లాహ్' 33 సార్లు 'అల్లాహు అక్బర్' 33 సార్లు చదవమని తన ఉమ్మతుకు నేర్పించారు, చివరగా దీనిలో ఈ చిన్న దుఆ ద్వారా వందను పూర్తి చేసేవారు.

«لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ».
[صحيح مسلم].

"లాఇలాహ ఇల్లల్లాహు వహ్ద దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్"

అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్య దైవం లేదు, ఆయన ఒంటరి వాడు, ఆయనకు ఎవరూ సాటి లేరు. రాజ్యం ఆయనదే, సర్వస్తోత్రములు ఆయనకే చెందుతాయి, ఆయన ప్రతిదానిపై అధికారం కలిగి ఉన్నాడు. (ముస్లిం)

దీనికి ప్రతిఫలంగా సముద్రపు నురుగుతో సమానమైన పాపాలు (చిన్నవి) ఉన్నా మన్నించి వేయబడతాయి అని తెలియజేశారు.

ప్రవక్త వారు దిక్ర్ (దైవస్మరణ) చేసేటపుడు వేళ్ళతో లెక్కిస్తూ కుంచెం బిగ్గరస్వరంతో చదివేవారు.

ప్రతి ఫర్ద్ నమాజు తరువాత 'ఆయతుల్ కుర్సి' ఎవరైతే చదువుతారో వారికి  మరణం తప్ప ఏదీ అతనికి స్వర్గానికి అర్హత సాధించడానికి అడ్డంకి కాజాలదు అని బోధించారు. (సహీహ్ జామే, అల్బానీ వారు ఈ హదీసు సహీహ్ అని తెలియజేశారు).

అలాగే ప్రతి నమాజు తరువాత 'ముఅవ్విజతైన్' (సూరా 'ఫలఖ్' మరియు సూరా 'నాస్') లు చదవమని ఆదేశించారు.

ఫజర్ నమాజు తరువాత ఈ దుఆ చదివేవారు:

«اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ عِلْمًا نَافِعًا، وَرِزْقًا طَيِّبًا، وَعَمَلاً مُتَقَبَّلاً». [صحيح ابن ماجه للألباني].

అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక ఇల్మన్ నాఫిఅన్ వ రిజ్'ఖన్ తయ్యిబన్, వ అమలన్ ముతఖబ్బల.

"ఓ అల్లాహ్! ప్రయోజనకరమైన జ్ఞానాన్ని, పరిశుద్ధమైన ఆహారాన్ని. ఆమోదయోగ్యమైన ఆచరణను ప్రసాదించమని నిన్ను వేడుకుంటున్నాను". (ఇబ్ను మాజ 1-152),

ఫజర్ మరియు మగ్రిబ్ నమాజులు ముగించిన వెంటనే కూర్చున్న స్థితిని మార్చకముందే పది సార్లు ఎవరైతే ఈ దుఆను చదువుతారో వారి పది పాపాలు మన్నింపబడడంతో పాటు వారి స్థాయి పదింతలు పెంచబడుతుంది, అలాగే ప్రతి కీడు మరియు షైతాను నుండి వారు రక్షింపబడతారు, షిర్క్ చేస్తే తప్ప ఆ రోజు అతని ఖాతాలో ఎటువంటి పాపం ఉండదు.

దుఆ:

«لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ».

[صحيح مسلم].

"ఆరాధింపబడే అర్హత కలిగిన వాడెవ్వడూ లేడు ఒక్క అల్లాహ్ తప్ప. ఆయన ఏకైకుడు. ఆయనకు భాగస్వాములెవ్వరూ లేరు. విశ్వమంతా ఆయనకే చెందినది మరియు సకల ప్రశంసలు ఆయనకే చెందుతాయి. చావు బ్రతుకులు ఆయన ఆధీనంలోనే ఉన్నాయి. ప్రతి దానిపై ఆయనకు ఆధిపత్యం ఉన్నది".

ఫలానా ఆచరణలో ఫలానా వ్యక్తి ప్రవక్త (స) కన్నా ముందున్నాడు అని ప్రవక్త (స) స్వయంగా చెబితే తప్ప ధర్మం పై అమలు చేయడంలో ప్రవక్త

వారు ఎల్లప్పుడూ (స) అందరికన్నా ముందుండేవారు. (ఈ హదీసును అల్బానీ వారు హాసన్ లి గైరిహీ అని తెలిపారు (సహీహ్)).

ఐదు పూట్ల నమాజులను కాపాడుకునేవారు, నమాజు ప్రాముఖ్యత గురించి ఇలా సెలవిచ్చారు: పగలు మరియు రాత్రిలో తన దాసులపై అల్లాహ్ అయిదుపూట్ల నమాజులను విధిగావించాడు.

ఈ ఐదు పూట్ల నమాజులు ఆచరించడం వలన పాపాలు తుడిచివేయబడతాయి, ఎవరియతే పరిపూర్ణంగా వదూ చేసి, వినమ్రతతో, ప్రశాంతతతో రుకూ మరియు సజ్దాలు చేస్తూ నమాజు చదువుతాడో అతని మహా పాపాలు తప్ప ఇతర పాపాలన్నీ మన్నించివేయబడతాయి.

నమాజును వదిలేయడం అనేది ధర్మ తిరస్కరణ అని తెలియజేశారు.

తన నివాసము లేదా పని చేసే ప్రాంతములో ఒంటరిగా చేసే నమాజుకన్నా సామూహికంగా చేసే నమాజు ఇరవై ఐదు రెట్లు ఎక్కువ పుణ్యం కలిగి ఉంది అని సెలవిచ్చారు.

పరిపూర్ణంగా వదూ చేసి, కేవలం నమాజు ఉద్దేశంతోనే ఇంటి నుండి బయలుదేరి మసీదుకు వెళుతూ అతను వేసే ప్రతి అడుగూ అతని స్థాయిని ఒక్కొక్క మెట్టు పెంచుకుంటూ పోతుంది, అలాగే అతడి ఒక్కొక్క పాపం తరుగుతూ పోతుంది, నమాజు చేసిన తరువాత ఆ వ్యక్తి అక్కడే (నమాజు చేసిన) ప్రదేశంలోనే కూర్చుని ఉన్నంతవరకూ దైవ దూతలు అతని కోసం 'ఓ అల్లాహ్ అతనిని మన్నించు, ఓ అల్లాహ్ అతనిని కరుణించు' అని అతనికోసం వేడుకుంటూనే ఉంటాయి అని సెలవిచ్చారు.

నమాజు సమయం కోసం ఎదురుచూడడం కూడా నమాజులో ఉన్నట్లే అని సెలవిచ్చారు.

మసీదులో సామూహికంగా (జామాఅత్ తో) నమాజు చదవని వారి ఇళ్లను నిప్పంటించి కాల్చేయాలి అని ధర్మాగ్రహాని వెలిబుచ్చారు దైవప్రవక్త (స) వారు.

జమాఅత్ (సామూహికంగా) తో 'ఇషా' నమాజు చదవడం అనేది అర్ధరాత్రి వరకూ నమాజు చదవడంతో సమానము, అలాగే జమాఅత్ తో 'ఫజర్' నమాజు చదవడం అనేది మిగితా సగం రేయి నమాజులో గడపడంతో సమానము అని తెలియజేశారు.

అసర్ మరియు ఫజర్ నమాజులు చదివిన వాడు స్వర్గంలో ప్రవేశిస్తాడు అని సెలవిచ్చారు.

సున్నత్ నమాజులకు కూడా దైవప్రవక్త (స) వారు అత్యంత ప్రాధాన్యతనిచ్చేవారు, ఇబ్ను ఉమర్ (ర) వారి ఉల్లేఖనం: "దైవ ప్రవక్త (స) వారి ద్వారా నేను పది రకాతులను నేర్చుకున్నాను. దొహార్ కు ముందు రెండు, దొహార్ తరువాత రెండు. మగ్రిబ్ తరువాత రెండు రకాతులు ఇంటిలో చదవడం, ఇషా తరువాత రెండు రకాతులు ఇంట్లో చదవడం మరియు ఫజర్ కు ముందు రెండు".

కొన్నిసార్లు దొహార్ కు ముందు నాలుగు రకాతులను ఇంట్లో చదివేవారు.

ఒకోసారి మగ్రిబ్ యొక్క సున్నతులో సూరా కాఫిరూన్ మరియు సూరా ఇఖ్లాస్ చదివేవారు, అప్పుడపుడు ఫజర్ యొక్క సున్నత్ నమాజులో కూడా ఇవే సూరాలను చదివేవారు. మరి కొన్ని సందర్భాల్లో మొదటి రకాతులో ఈ ఆయతును చదివేవారు:

﴿قُولُوٓاْ ءَامَنَّا بِٱللَّهِ وَمَآ أُنزِلَ إِلَيۡنَا وَمَآ أُنزِلَ إِلَىٰٓ إِبۡرَٰهِـۧمَ وَإِسۡمَٰعِيلَ وَإِسۡحَٰقَ وَيَعۡقُوبَ وَٱلۡأَسۡبَاطِ وَمَآ أُوتِيَ مُوسَىٰ وَعِيسَىٰ وَمَآ أُوتِيَ ٱلنَّبِيُّونَ مِن رَّبِّهِمۡ لَا نُفَرِّقُ بَيۡنَ أَحَدٖ مِّنۡهُمۡ وَنَحۡنُ لَهُۥ مُسۡلِمُونَ﴾ [البقرة: ١٣٦]

"(ఓ విశ్వాసులారా!) మీరు ఇలా అనండి: "మేము అల్లాహ్ ను మరియు ఆయన మా కొరకు అవతరింపజేసిన సందేశాలను మరియు ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, ఇస్ హాఖ్, యఅఖూబ్ రియు అతని సంతతి వారికి ఇవ్వబడిన వాటినీ మరియు మూసా, 'ఈసా మరియు ఇతర ప్రవక్తలందరికీ వారి ప్రభువు తరఫు నుండి ఇవ్వబడిన వాటినీ (సందేశాలను) విశ్వసిస్తాము. వారిలో ఏ ఒక్క్ రి పట్లా మేము భేదభావం చూపము. మేము ఆయనకు విధేయులం (ముస్లిములము) అయ్యాము." (బఖర: 136)

రెండవ రకాతులో ఈ ఆయతు చదివేవారు

﴿قُلۡ يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ تَعَالَوۡاْ إِلَىٰ كَلِمَةٖ سَوَآءِۭ بَيۡنَنَا وَبَيۡنَكُمۡ أَلَّا نَعۡبُدَ إِلَّا ٱللَّهَ وَلَا نُشۡرِكَ بِهِۦ شَيۡـٔٗا وَلَا يَتَّخِذَ بَعۡضُنَا بَعۡضًا أَرۡبَابٗا مِّن دُونِ ٱللَّهِۚ فَإِن تَوَلَّوۡاْ فَقُولُواْ ٱشۡهَدُواْ بِأَنَّا مُسۡلِمُونَ﴾ [آل عمران: ٦٤].

"ఇలా అను: "ఓ గ్రంథ ప్రజలారా! మాకూ మరియు మీకూ మధ్య ఉమ్మడిగా ఉన్న ధర్మ విషయం (ఉత్తరువు) వైపునకు రండి, అది ఏమిటంటే: 'మనం అల్లాహ్ తప్ప మరెవ్వరినీ ఆరాధించరాదు, ఆయనకు భాగస్వాములను ఎవ్వరినీ నిలబెట్టరాదు మరియు అల్లాహ్ తప్ప, మనవారిలో నుండి ఎవ్వరినీ ప్రభువులుగా చేసుకోరాదు." వారు (సమ్మతించక) తిరిగి పోతే: "మేము నిశ్చయంగా అల్లాహ్ కు విధేయులము (ముస్లింలము), దీనికి మీరు సాక్షులుగా ఉండండి." అని పలుకు". (ఆలె ఇమ్రాన్ -64)

దుహా (సూర్యోదయం తరువాతి) నమాజు కూడా ఆచరించేవారు, ఈ నమాజును తప్పక ఆచరించమని అబూ హురైరా (ర) వారిని దైవప్రవక్త (స) వారు ఉపదేశించారు:

దుహా నమాజు ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ ఇది శరీరములో ఉన్న జోళ్ళకు సమానమైన సదాఖా (దానం) చేయడంతో సమానము అని తెలియజేశారు.

ఈ నమాజు 360 సదఖాల(దానాల)తో సమానము.

అసర్'కు ముందు నాలుగు రకాతులు సున్నతు చదివేవారు, వాటిని రెండు రెండు రకాతులు విడివిడిగా చదివేవారు.

"అసర్ కు ముందు నాలుగు రకాతులు నమాజు (సున్నతు) చదివే వ్యక్తిని అల్లాహ్ కరుణించుగాక. అని దుఆ చేశారు". (సహీ అబూ దావూద్)

# ఉదయం మరియు సాయంత్రం చదివే దుఆలు

ఫజర్ నమాజు అయిపోయిన తరువాత సూర్యోదయం అయ్యే వరకూ నమాజు చదివిన చోటనే కూర్చొని దైవస్మరణ చేస్తూ ఉండేవారు.

ప్రొద్దునపూట ఈ దుఆ చదివేవారు:

«اللَّهُمَّ بِكَ أَصْبَحْنَا، وَبِكَ أَمْسَيْنَا، وَبِكَ نَحْيَا، وَبِكَ نَمُوتُ، وَإِلَيْكَ النُّشُورُ».

"అల్లాహుమ్మ బిక అస్'బహ్ నా వబిక అమ్'సైనా వ బిక నహ్యా వబిక నమూతు వఇలైె కన్నుషూర్".

"ఓ అల్లాహ్! మేము నీ వలననే ఉదయం గావించాము, నీ వలననే సాయంత్రం గావించాము, నీవే మమ్మల్ని జీవింపజేస్తున్నావు, నీవే మరణాన్ని ప్రసాదిస్తావు మరియు నీ వైపునకే మేము లేపబడతాము". (తిర్మిదీ 3-142).

సాయంకాలం కూడా ఇదే దుఆ చదివేవారు, కానీ : అస్'బహ్'నా ఉన్న చోట 'అంసైనా' అనే పదం ఉపయోగించేవారు మరియు ఇదే దుఆ చివరలో 'వ ఇలైెకల్ మసీర్' వాక్యాన్ని పెంచేవారు.

"అల్లాహుమ్మ బిక అమ్'సైనా వబిక అస్'బహ్ నా వ బిక నహ్యా వబిక నమూతు వఇలైకల్ మసీర్".

ప్రవక్త (స) వారు ఉదయం పూట చదివే కొన్ని దుఆలు.

«أَصْبَحْنَا وَأَصْبَحَ الْمُلْكُ لله وَالْحَمْدُ لله، لاَ إِلَهَ إِلاَّ الله وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٍ، رَبِّ أَسْأَلُكَ خَيْرَ مَا فِي هَذَا الْيَوْمِ وَخَيْرَ مَا بَعْدَهُ، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّ مَا فِي هَذَا الْيَوْمِ وَمِنْ شَرِّ مَا بَعْدَهُ، رَبِّ أَعُوذُ بِكَ مِنَ الْكَسَلِ، وَسُوءِ الْكِبَرِ، رَبِّ أَعُوذُ بِكَ مِنْ عَذَابٍ فِي النَّارِ وَعَذَابٍ فِي الْقَبْرِ». [صحيح مسلم].

1. అస్బహ్ నా వ అస్బహల్ ముల్కు లిల్లాహి వల్ హమ్దు లిల్లాహి లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లా షరీక లహూ, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్, రబ్బి అస్ అలుక ఖైర మాఫీ హాదల్ యౌమి వఖైర మా బాదహూ, వ అఊదు బిక మిన్ షర్రి మాఫీ హాదల్ యౌమి వ షర్రి మా బాదహూ, రబ్బి అఊదుబిక మినల్ కసలి వ సూయిల్ కిబరి, రబ్బి అఊదుబిక మిన్ అదాబిన్ ఫిన్నారి, వ అదాబిన్ ఫిల్ ఖబ్రి.

'మేము మరియు సమస్త లోకాలు అల్లాహ్ కొరకు ఉదయం గావించాము. అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములెవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు. ఓ నా ప్రభూ! ఈ రోజులోనూ మరియు ఈ రోజు తర్వాత ఉన్న మేలును నీతో వేడుచున్నాను. అలాగే ఈ రోజులోనూ మరియు ఈ రోజు తర్వాత ఉన్న చెడు నుండి నీ శరణు కోరుచున్నాను. ఓ నా ప్రభూ! సోమరితనం నుండి

మరియు వృధాప్యపు చెడు నుండి నీ శరణు కోరుచున్నాను. ఇంకా నరకాగ్ని నుండి, సమాధి శిక్షనుండి నిన్నే శరణు కోరుచున్నాను' (ముస్లిం).

«أَصْبَحْنَا عَلَى فِطْرَةِ الإِسْلاَمِ وَعَلَى كَلِمَةِ الإِخْلاَصِ، وَعَلَى دِينِ نَبِيِّنَا مُحَمَّدٍ ﷺ وَعَلَى مِلَّةِ أَبِينَا إِبْرَاهِيمَ حَنِيفًا مُسْلِمًا وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ». [صحيح الجامع].

2."అస్'బహ్ నా అలా ఫిత్రతిల్ ఇస్లామి' వ అలా కలిమతిల్ ఇఖ్లాసి వ అలా దీని నబియ్యినా ముహమ్మదిన్ (స) వ అలా మిల్లతి అబీనా ఇబ్రాహీమ హనీఫమ్ ముస్లిమన్ వ మాకాన మినల్ ముష్రికీన్".

"మేము ప్రకృతికి అనుగుణమైన ఇస్లాంపై, ఇఖ్లాస్ (చిత్తశుద్ధి) వచనము పై, మా ప్రవక్తయగు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మముపై, ఏకాగ్ర చిత్తుడూ, విధేయుడూ అయిన, మా తండ్రి ఇబ్రాహీము మిల్లత్ (ఇబ్రాహీం (అ) మార్గాన్ని విశ్వసించేవారు) పై ఉదయం గావించాము. మరియు ఆయన (ఇబ్రాహీం) బహుదైవారాధకులలో వాడు కాడు". (తబ్రానీ (సహీహ్)– దుఆ: 293).

ఇవే దుఆలను సాయంత్రం చదివేటపుడు అస్ బహ్'నా పదం ఉన్న చోట 'అంసైనా' أمسينا (సాయంత్రం గావించాము) అనే పదాన్ని వాడేవారు.

ఉదయం, సాయంత్రం చదవవలసిన ఈ దుఆలను విడవకుండా ఖచ్చింతంగా చదివేవారు,

ఈ దుఆ కూడా చదివేవారు:

«اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْعَفْوَ وَالْعَافِيَةَ فِي الدُّنْيَا وَالآخِرَةِ، اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْعَفْوَ وَالْعَافِيَةَ فِي دِينِي وَدُنْيَايَ، وَأَهْلِي وَمَالِي، اللَّهُمَّ اسْتُرْ عَوْرَاتِي، وَآمِنْ رَوْعَاتِي، اللَّهُمَّ احْفَظْنِي مِنْ

بَيْنِ يَدَيَّ، وَمِنْ خَلْفِي، وَعَنْ يَمِينِي، وَعَنْ شِمَالِي، وَمِنْ فَوْقِي، وَأَعُوذُ بِعَظَمَتِكَ أَنْ أُغْتَالَ مِنْ تَحْتِي. [صحيح ابن ماجه للألباني].

"అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ అఫ్వ వల్ ఆఫీయత ఫిద్దున్యా వల్ ఆఖిరహ్, అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ అఫ్వ వల్ ఆఫీయత ఫీ దీనీ, వ దున్యాయ, వఅహ్లీ, వమాలీ. అల్లాహుమ్మస్తుర్ ఔరాతీ, వ ఆమిన్ రౌఆతీ. అల్లాహుమ్మహ్ ఫజ్'నీ మిమ్ బైని యదయ్య, వ మిన్ ఖల్ఫీ, వ అన్ యమీనీ, వ అన్ షిమాలీ, వ మిన్ ఫౌఖీ, వ అఊదు బి అజమతిక అన్ ఉగ్ తాల మిన్ తహ్ తీ!

"ఓ అల్లాహ్! నిశ్చయంగా ఇహపరాలలో స్వస్థత మరియు నీ క్షమాపణను కోరుకుంటున్నాను. ఓ అల్లాహ్! నేను స్వస్థత మరియు నీ క్షమాపణ కోరుతున్నాను, నా ధర్మంలోనూ, ప్రాపంచిక విషయాలలోనూ, నా ఆలుబిడ్డలలోనూ మరియు నా సంపాదనలోనూ నీ క్షమాపణను కోరుతున్నాను. ఓ అల్లాహ్! నా గోప్య విషయాలను రహస్యంగానే ఉంచు. నా అలజడిని ప్రశాంత పరచు. ఓ అల్లాహ్! నా ముందు వెనకాలనుండి, నా కుడి ఎడమల నుండి, నా పైనుండి నన్ను కాపాడు. క్రింది నుండి హఠాత్తుగా వచ్చే వినాశనం నుండి నీ మహోన్నత శరణును నేను వేడుకుంటున్నాను" (అబూ దావూద్, ఇబ్నుమాజ 2-332).

ఉదయం మరియు సాయంత్రం మూడు మూడు సార్లు ఈ దుఆ చదివేవారు:

«اللَّهُمَّ عَافِنِي فِي بَدَنِي، اللَّهُمَّ عَافِنِي فِي سَمْعِي، اللَّهُمَّ عَافِنِي فِي بَصَرِي، لاَ إِلَهَ إِلاَّ أَنْتَ. اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْكُفْرِ وَالْفَقْرِ، وَأَعُوذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ، لاَ إِلَهَ إِلاَّ أَنْتَ».

అల్లాహుమ్మ ఆఫినీ ఫీ బదనీ, అల్లాహుమ్మ ఆఫినీ ఫీ సమ్ఈ, అల్లాహుమ్మ ఆఫినీ ఫీ బసరీ, లాఇలాహ ఇల్లా అంత, అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మినల్ కుఫ్రి వల్ ఫఖ్రి, వ అఊజు బిక మిన్ అజాబిల్ ఖబ్రి, లాఇలాహ ఇల్లా అంత. (అబూ దావూద్ (సహీహ్) 5090).

"ఓ అల్లాహ్! నా శరీరానికి స్వస్థతను ప్రసాదించు. ఓ అల్లాహ్! నా చెవులకు స్వస్థతను ప్రసాదించు. ఓ అల్లాహ్! నా కళ్ళకు స్వస్థతను ప్రసాదించు. నీవు తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు, ఓ అల్లాహ్ తిరస్కారం నుండి, బీదరికం నుండి, నీ శరణు కోరుచున్నాను, మరియు సమాధి శిక్ష నుండి నీ శరణు కోరుచున్నాను. నీవు తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు". (అబూ దావూద్, అహ్మద్, నసాయి).

సయ్యిదుల్ ఇస్ తిగ్ ఫార్:

«اللَّهُمَّ أَنْتَ رَبِّي، لاَ إِلَهَ إِلاَّ أَنْتَ، خَلَقْتَنِي وَأَنَا عَبْدُكَ، وَأَنَا عَلَى عَهْدِكَ وَوَعْدِكَ مَا اسْتَطَعْتُ، أَعُوذُ بِكَ مِنْ شَرِّ مَا صَنَعْتُ، أَبُوءُ لَكَ بِنِعْمَتِكَ عَلَيَّ وَأَبُوءُ بِذَنْبِي فَاغْفِرْ لِي فَإِنَّهُ لاَ يَغْفِرُ الذُّنُوبَ إِلاَّ أَنْتَ».

"అల్లాహుమ్మ అంత రబ్బి లా యిలాహ ఇల్లా అంత ఖలఖ్తనీ వ అన అబ్దుక వ అన అలా అహ్దిక వ వాదిక మస్తతాతు అవూజు బిక మిన్ షర్రి మా సనాతు అబూఉ లక బి నీమతిక అలయ్య వ అబూఉ బి జంబీ ఫగ్ఫిర్లి ఫ ఇన్నహూ లా యగ్ఫిరు జ్జునూబ ఇల్లా అంత".

"ఓ అల్లాహ్! నీవే నా ప్రభువువి. నీవు తప్ప ఆరాధ్య దేవుడు మరొకడు లేడు. నీవు నన్ను పుట్టించావు. నేను నీ దాసుణ్ణి. నీతో చేసిన ప్రామాణాన్ని, వాగ్దానాన్ని నా శక్తి మేరకు నెరవేర్చటానికి కృషి చేస్తున్నాను. నేను చేసుకున్న

చెడు పనుల కీడు నుండి నీ శరణు కోరుతున్నాను. నా పాపాలను అంగీకరిస్తున్నాను. నీవు తప్పు క్షమించే వాడెవడూ లేడు". (బుఖారీ)

'పగలు లేదా రాత్రి ఈ దుఆ ను పూర్తి నమ్మకంతో చదివి ఉండి ఒకవేళ చనిపోతే గనక స్వర్గస్తులలో ఒకనిగా అయి ఉంటాడు'.

ఉదయం మరియు సాయంత్రం సూరా ఇఖ్లాస్ (ఖుల్ హువ ల్లాహు అహద్) మరియు ముఅవ్విజతైన్ (సూరా నాస్ మరియు సూరా ఫలఖ్) మూడు సార్లు చదివితే దేని నుండైనా సరే రక్షింప బడడానికి సరిపోతుంది.

ఈ రెండు దుఆలతో  పాటు ఈ దుఆను కూడా జత చేస్తే అతనికి ఏదీ నష్టం కలిగించజాలదు.

«بِسْمِ اللهِ الَّذِي لاَ يَضُرُّ مَعَ اسْمِهِ شَيْءٌ فِي الأَرْضِ وَلاَ فِي السَّمَاءِ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ».

"బిస్మిల్లాహిల్లజీ లా యదుర్రు మఅ ఇస్మిహి షైఉన్ ఫిల్ అర్జి వలా ఫిస్సమాయి వహువస్సమీఉల్ అలీమ్".

"భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఎవరి పేరు వింటే నష్టాన్ని కలిగించవో ఆ అల్లాహ్ నామముతో ప్రారంభిస్తున్నాను. ఆయనే సర్వం వినేవాడు అన్నీ తెలిసినవాడును". (అబూ దావూద్, తిర్మిదీ, ఇబ్నుమాజ 2-332),

అబూ బక్ర్ (ర) వారిని ఈ రెండిటితో పాటు ఈ దుఆ కూడా చదవమని నేర్పించారు:

«اللَّهُمَّ عَالِمَ الْغَيْبِ وَالشَّهَادَةِ فَاطِرَ السَّمَوَاتِ وَالأَرْضِ، رَبَّ كُلِّ شَيْءٍ وَمَلِيكَهُ، أَشْهَدُ أَنْ لاَّ إِلَهَ إِلاَّ أَنْتَ، أَعُوذُ بِكَ مِنْ شَرِّ نَفْسِي، وَمِنْ شَرِّ الشَّيْطَانِ وَشِرْكِهِ، وَأَنْ أَقْتَرِفَ عَلَى نَفْسِي سُوءًا، أَوْ أَجُرَّهُ إِلَى مُسْلِمٍ».

'అల్లాహుమ్మ ఆలిమల్ గైబి వష్షహాదతి ఫాతిరస్సమావాతి, వల్ అర్ది రబ్బ కుల్లి షైఇన్ వ మలీకహు, అష్ హదు అల్లా ఇలాహ ఇల్లా అన్త, అఊదుబిక మిన్ షర్రి నఫ్సీ వ మిన్ షర్రిష్ షైతాని వ షిర్కిహి, వ అన్ అఖ్తరిఫ అలా నఫ్సీ సూఅన్ అవ్ అజుర్రహూ ఇలా ముస్లిం'.

"ఓ అల్లాహ్! గోచర అగోచరాల జ్ఞానీ! భూమ్యాకాశాల సృష్టికర్త! సర్వానికీ ప్రభువా, యజమానీ! నీవు తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. నా ఆంతర్యంలోని కీడునుండి, షైతాన్ కీడు నుండి, వాడి షిర్క్ నుండి నీ శరణు కోరుచున్నాను. ఇంకా నాకు నేనై కల్పించుకునే కీడు నుండి, లేక ఇతర ముస్లిముకు నా ద్వారా సంక్రమించే కీడు నుండి నేను నీ శరణు కోరుచున్నాను". (అబూ దావూద్, తిర్మిదీ 3-142).

తన (స) సుపుత్రిక ఫాతిమా (ర) వారికి ఆ రెండిటితో పాటు ఈ దుఆ కూడా చదవమని ఉపదేశించారు:

«يَا حَيُّ! يَا قَيُّومُ! بِرَحْمَتِكَ أَسْتَغِيثُ، أَصْلِحْ لِي شَأْنِي كُلَّهُ، وَلاَ تَكِلْنِي إِلَى نَفْسِي طَرْفَةَ عَيْنٍ». [الصحيحة]

(సిల్సిల అస్సహీహ : 7-557)

«مَنْ قَالَ حِينَ يُصْبِحُ وَحِينَ يُمْسِي: سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ مِائَةَ مَرَّةٍ لَمْ يَأْتِ أَحَدٌ يَوْمَ الْقِيَامَةِ بِأَفْضَلَ مِمَّا جَاءَ بِهِ، إِلاَّ أَحَدٌ قَالَ مِثْلَ مَا قَالَ أَوْ زَادَ». [صحيح مسلم].

సుబ్ హా నల్లాహి వబి హాందిహీ:

ఎవరైతే దీనిని ఉదయం మరియు సాయంత్రం వంద సార్లు చెబుతాడో, అతడు చెప్పింది వేరెవరూ చెప్పలేకుంటే లేదా దానికన్నా ఉత్తమమైనది చెప్పిఉంటే తప్ప తీర్పుదినాన దీనికన్నా ఉత్తమమైన దానితో రాలేడు.

దీనితో అతని పాపాలు సముద్రపు నురుగుతో సమానంగా ఉన్నా కూడా రాలిపోతాయి.

«مَنْ قَالَ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ، وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، فِي يَوْمٍ مِائَةَ مَرَّةٍ، كَانَتْ لَهُ عَدْلُ عَشْرِ رِقَابٍ، وَكُتِبَتْ لَهُ مِائَةُ حَسَنَةٍ، وَمُحِيَتْ عَنْهُ مِائَةُ سَيِّئَةٍ، وَكَانَتْ لَهُ حِرْزًا مِنَ الشَّيْطَانِ يَوْمَهُ ذَلِكَ حَتَّى يُمْسِيَ، وَلَمْ يَأْتِ أَحَدٌ بِأَفْضَلَ مِمَّا جَاءَ بِهِ إِلاَّ رَجُلٌ عَمِلَ أَكْثَرَ مِنْهُ». [صحيح مسلم].

"లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్ దు వరువ అలా కుల్లి షైయిన్ ఖదీర్"

"ఎవరైతే ఒక రోజులో వంద సార్లు ఈ దుఆ చదువుతాడో అతనికి పది బానిసనాలను విముక్తి కలిగించడంతో లభించే పుణ్యముతో సమానమైన పుణ్యం దక్కుతుంది, దానితోపాటు వంద పుణ్యాలు అతని ఖాతాలో రాయబడతాయి మరియు నూరు పాపాలు మన్నించివేయబడతాయి, సాయంత్రం వరకూ అతను షైతాను నుండి రక్షింపబడతాడు. దీనికన్నా ఉత్తమమైనది ఎవరైనా తీసుకువస్తే తప్ప లేదా దానికన్నా ఎక్కువగా ఎవరైనా అమలు చేసి ఉంటే తప్ప". (హసన్ సహీహ్)

అతడు చెప్పింది ఇప్పటివరకూ వేరెవరూ చెప్పలేకుంటే లేదా దానికన్నా ఉత్తమమైనది చెప్పిఉంటే తప్ప తీర్పుదినాన దీనికన్నా ఉత్తమమైన దానితో రాలేడు.

ఎవరైతే ఉదయం పూట పది సార్లు మరియు సాయంత్రం పూట పది సార్లు నాకు దరూద్ పంపుతారో తీర్పుదినాన అతనికి నా సిఫార్సు దక్కుతుంది. (సహీహ్ అల్ జామే).

## కేవలం ఉదయం పూట చదవలసినవి

«مَنْ قَالَ إِذَا أَصْبَحَ: رَضِيتُ بِاللهِ رَبًّا، وَبِالإِسْلاَمِ دِينًا، وَبِمُحَمَّدٍ نَبِيًّا، فَأَنَا الزَّعِيمُ لآخُذَنَّ بِيَدِهِ حَتَّى أُدْخِلَهُ الْجَنَّةَ». [الصحيحة].

"రదీతు బిల్లాహి రబ్బన్ వబి ముహమ్మదిన్ రసూలన్ వ బిల్ ఇస్లామి దీనా"

"అల్లాహ్ యే నా ప్రభువుగా, ముహమ్మద్ (స) అల్లాహ్ సందేశహరునిగా, ఇస్లాం నా ధర్మముగా ఇష్టపడ్డాను. (ముస్లిం).

పొద్దున పూట ఎవరైతే దీనిని చదువుతాడో అతని చేయి పట్టుకుని స్వర్గానికి చేర్చడం నా పూచీ". (అబూ దావూద్ (సహీహ్).

## కేవలం సాయంత్రం చదవవలసినవి

«أَعُوذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَا خَلَقَ».

"అఊదు బి కలిమాతి ల్లాహిత్ త్తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్".

"సృష్టించబడిన సమస్త చెడుల నుండి నేను అల్లాహ్ సంపూర్ణ వచనాల ద్వారా శరణు కోరుచున్నాను". (తిర్మిదీ 3-187, ముస్లిం).

'ఎవరైతే దీనిని సాయంత్రము పూట మూడు సార్లు చదువుతారో వారికి ఆ రాత్రికి ఎటువంటి విషపూరిత జీవి (పాము, తేలు లాంటివి) నష్టం కలిగించజాలదు'.

# తినడం మరియు త్రాగడంలో ప్రవక్తవారి ఆదర్శం

ప్రవక్త (స) వారు ఏమైనా భుజించేటపుడు వారి ముందు ఉన్న దానిని తిరస్కరించేవారు కాదు, ఇది కాకుండా ఇతర ఫలానా ఆహారం ఉంటే బాగుదేదీ అని అనేవారు కాదు, తన ముందుకు తీసుకురాబడిన ఏ హలాల్ ఆహారం అయినా సరే తినేవారు, ఒకవేళ ఆ సమయంలో తినడం ఇష్టం లేకుంటే తినేవారు కాదు, తన జీవితంలో ఎప్పుడూ కూడా ఆహారాన్ని విమర్శించలేదు, వారికి నచ్చితే తినేవారు, లేకుంటే వదిలేసేవారు. (బుఖారీ)

వారి కోసం ఎవరైనా తినడానికి ఏమైనా తీసుకువస్తే చాలా బాగుంది అని ఆ ఆహారాన్ని పొగిడేవారు, తీసుకువచ్చిన వారు కూడా సంతోషించేవారు.

ఏముంటే అది తినేవారు, ఏమీ లేకుంటే సహనం వహించేవారు, ఆకలి బాధ ఎక్కువుంటే ఆ బాధను తగ్గించడానికి తన కడుపుకు ఒక రాయి ముక్కను బిగుతుగా కట్టుకునేవారు, కొన్ని సందర్భాల్లో రోజంతా ఆకలితోనే గడిపేవారు, ఒకోసారి కడుపు నింపుకోవడానికి ఒక మామూలు ఎండు ఖర్జూరపు ముక్క కూడా దొరికేది కాదు.

ఒక నెలవంక, రెండవ నెలవంక, మూడవ నెలవంక ఇలా గడిచిపోయేది, కానీ ఇంట్లో పొయ్యి మాత్రం వెలిగేది కాదు, ప్రవక్త (స) వారు ఇంట్లో ప్రవేశించినపుడు తినడానికి ఏమైనా ఉందా అని అడిగేవారు, ఏమీ లేదు అని అంటే ఉపవాసం ఉండిపోయేవారు, సోమవారం మరియు గురువారం ఉపవాసాలు ఉండేవారు, దానితోపాటు ప్రతి నెల మూడు రోజులు ఉపవాసాలు ఉండేవారు. (అరబిక్ క్యాలండర్ ప్రకారంగా 13, 14, 15 తారీకులు- పౌర్ణమి రోజులు).

భోజనం ఆరంభంలో అల్లాహ్ పేరుతో ఆరంభించేవారు, తిన్న తరువాత అల్లాహ్ కు ఈ విధంగా కృతజ్ఞతలు తెలుపుకునేవారు.

«الْحَمْدُ للهِ حَمْدًا كَثِيرًا طَيِّبًا مُبَارَكًا فِيهِ، غَيْرَ مَكْفِيٍّ وَلاَ مُوَدَّعٍ، وَلاَ مُسْتَغْنًى عَنْهُ رَبَّنَا». [صحيح البخاري].

"అల్ హందు లిల్లాహి హందన్ కసీరన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహి, గైరమక్ ఫియ్యిన్ వలా ముఅద్దయిన్ వలా ముస్తగ్నీ అన్ హు రబ్బనా".

"అపరిమితమైన, పవిత్రప్రదమైన, శుభకరమైన ప్రశంసలన్నీ నీ కొరకే, ఈ సమస్త ప్రశంసలు నీకు సరిపోనివి, నిరంతరమైనవి, ఆవశ్యకమైనవి ఓ మా ప్రభువా". (బుఖారీ).

ఎవరైతే భోజనం తరువాత ఈ దుఆ చదువుతారో వారి గత పాపాలన్నీ క్షమించివేయబడతాయి అని సెలవిచ్చారు:

«مَنْ أَكَلَ طَعَامًا فَقَالَ: الْحَمْدُ للهِ الَّذِي أَطْعَمَنِي هَذَا، وَرَزَقَنِيهِ مِنْ غَيْرِ حَوْلٍ مِنِّي وَلاَ قُوَّةٍ، غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ». [صحيح الترمذي للألباني].

"అల్ హందు లిల్లాహిల్లజీ అత్ అమనీ హాదా, వ రజఖనీహి మిన్ గైరి హౌలిన్ మిన్నీ వలా ఖువ్వతిన్".

"నా ఎటువంటి కృషి మరియు శక్తి సామర్థ్యాల ప్రమేయం లేకుండా నాకు తినిపించిన అల్లాహ్ కే సర్వ ప్రశంసలు శోభిస్తాయి". (తిర్మిజీ).

తినేటపుడు మూడు వేళ్ళతో తినేవారు, అయిపోయిన తరువాత ఆ వేళ్ళకు అంటి ఉన్న ఆహారాన్ని నోటితో శుభ్రం చేసుకునేవారు, కుడి చేత్తోనే తినాలని ఆదేశించేవారు, ఎడమ చేతితో షైతాను తింటాడని అన్నారు, తినే సమయంలో దేనినైనా ఆనుకుని తినేవారు కాదు, కింద కూర్చుని తినేవారు, నుంచుని త్రాగడం నుండి వారించారు, దాదాపుగా కూర్చునే తాగేవారు, పాత్రలో ఏమైనా త్రాగుతున్నపుడు ఒక సారి తాగిన తరువాత పాత్రకు వెలుపల మూడు సార్లు శ్వాస తీసుకునేవారు, త్రాగేసిన తరువాత 'ఇది చాలా బాగుంది మరియు సంతృప్తికరంగా ఉంది' అని చెప్పేవారు.

వారిని తినిపించిన, త్రాపించిన వారికోసం ఈ దుఆ చేసే వారు:

«اللَّهُمَّ أَطْعِمْ مَنْ أَطْعَمَنِي، وَاسْقِ مَنْ سَقَانِي». [صحيح مسلم].

"ఓ అల్లాహ్ నన్ను తినిపించిన వానిని నువ్వు తినిపించు, నన్ను త్రాపించిన వానిని నువ్వు త్రాపించు". (జాద్ అల్ మఆద్– సహీహ్).

ఆతిథ్యం ఇచ్చిన వారి కోసం ఇలా దుఆ చేసేవారు:

«اللَّهُمَّ بَارِكْ لَهُمْ فِيمَا رَزَقْتَهُمْ وَاغْفِرْ لَهُمْ وَارْحَمْهُمْ». [صحيح مسلم].

"అల్లాహుమ్మ బారిక్ లాహుమ్ ఫీమా రజఖ్ తహుం వగ్ ఫిర్ లహుమ్ వర్'హమ్ హుమ్"

"ఓ అల్లాహ్ వారికి నువు ప్రసాదించిన దానిలో వారికి శుభాన్ని కలుగజేయి, వారిని మన్నించు మరియు వారిపై కరుణ చూపు". (ముస్లిం)

# దుస్తులు ధరించడం, నడక, స్వారీ, మరియు ప్రయాణంలో ఆదర్శం

«الْحَمْدُ للهِ الَّذِي كَسَانِي هَذَا الثَّوْبَ وَرَزَقَنِيهِ مِنْ غَيْرِ حَوْلٍ مِنِّي وَلاَ قُوَّةٍ». [صحيح أبي داود للألباني].

"అల్ హందు లిల్లాహిల్లదీ కసానీ హాదా (వస్త్రము) వరజఖనీహి మిన్ గైరి హౌలిన్ మిన్ని వలా ఖువ్వతిన్".

"దీనిని (వస్త్రము) నాకు ధరింపజేసిన మరియు నా శక్తి సామర్థ్యాల ప్రమేయం లేకుండా వాటిని నాకు ప్రసాదించిన ఆ అల్లాహ్ కే సమస్త పొగడ్తలు శోభిస్తాయి". (తిర్మిజి, ఇబ్నుమాజ, ఇర్వాఉల్ గలీల్ 7-47).

కొత్త దుస్తులు తొడిగినపుడు ఆ దుస్తువు యొక్క పేరు కూడా ఉచ్చరించి ఈ దుఆను చదివేవారు:

«اللَّهُمَّ لَكَ الْحَمْدُ أَنْتَ كَسَوْتَنِيهِ، أَسْأَلُكَ خَيْرَهُ وَخَيْرَ مَا صُنِعَ لَهُ، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّهِ وَشَرِّ مَا صُنِعَ لَهُ». [صحيح أبي داود للألباني].

"అల్లాహుమ్మ లకల్ హందు అన్త కసౌతనీహి, అస్ అలుక మిన్ ఖైరిహి వ

ఖైర మా సునిఅ లహూ, వ అవూదు బిక మిన్ షర్రిహీ వ షర్రి మా సునిఅ లాహు".

"ఓ అల్లాహ్! సమస్త పొగడ్తలు నీకే చెందుతాయి, వీటిని నీవే నాకు తొడిగించావు, వీటి మేలును మరియు ఏ మేలు కోసమైతే ఇవి తయారు చేయబడ్డాయో ఆ మేలును నాకు ప్రసాదించమని నిన్ను వేడుకుంటున్నాను, వీటి కీడును మరియు ఏ కీడు కొరకైతే ఇవి తయారు చేయబడ్డాయో వాటి కీడు నుండి నీ శరణు వేడుకుంటున్నాను". (అబూదావూద్, తిర్మిదీ).

ప్రవక్త (స) వారు ఖమీసు(కుర్తా లాంటిది)ను మరియు హిబర (తోపు లాంటి దుస్తువు) ఎక్కువ ఇష్టపడేవారు,

ఖమీస్ అనగా ప్రస్తుతం మనం ఉపయోగించే కుర్తాతో పోలి ఉంటుంది, అనగా మెడ భాగంలో తెరుచుకొని ఉంటుంది, 'హిబర' అనేది పత్తితో నేయబడిన యమన్ దేశపు ప్రత్యేక దుస్తువు, ఇది తోపు మాదిరిగా ఉండి దానిపై ఎర్రటి చుక్కలు ఉండేవి, అయితే దైవప్రవక్త (స) వారు కేవలం తెలుపు రంగును మాత్రమే ఇష్టపడేవారు.

తెలుపు వస్త్రాల గురించి ప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చారు: "తెల్ల దుస్తులు మీ దుస్తులలో కెల్లా ఉత్తమమైన దుస్తులు, వీటిని మీరు ధరించండి, అలాగే చనిపోయిన వారికి కూడా ఈ తెల్ల వస్త్రాన్నే తొడిగించండి". (అబూ దావూద్-సహీహ్).

పైనుండి క్రిందిదాకా పూర్తిగా ఎరుపు రంగులో ఉండే దుస్తులను ఏ మాత్రం ఇష్టపడేవారు కాదు, ఇలాంటి దుస్తులను తొడగకూడదు అని వారించారు.

ఆడవారి దుస్తులను ధరించే మగవారిని మరియు మగవారి దుస్తులను ధరించే ఆడవారిని శపించారు.

అలీ బిన్ అమర్ (ర) వారి ఒంటిపై ఉన్న రెండు వస్త్రాలు కాషాయ రంగులో ఉండడాన్ని చూసి అలాంటివి ధరించకూడదు అని వారించారు, ఇవి బహుదైవారాధకుల దుస్తులు అని సెలవిచ్చారు.

కేవలం గర్వం మరియు బడాయి కోసం దుస్తులు తొడగడం నుండి వారించారు, పురుషులు బంగారాన్ని మరియు పట్టు దుస్తులను ధరించడం నుండి వారించారు, అహంకారంతో నేలకు రాసుకుంటూ వెళ్ళే వస్త్రాన్ని తొడగడం నుండి వారించారు, ఏ కారణంగానైనా నేలకు రాసుకుంటూ వెళ్ళే వస్త్రాన్ని ధరించడాన్ని వారించారు.

మడమల కిందవరకూ వస్త్రాన్ని ఉంచిన భాగం నరకాగ్నిలో కాలుతుందని హెచ్చరించారు, ప్రవక్త (స) వారు తొడిగే వస్త్రం మడమల పైన సగం కాలు వరకు ఉండేది. (సహీహ్ అల్ షమాయిల్).

ఖమీసును తొడిగేటపుడు కుడివైపు నుండి తొడిగేవారు, దుస్తులు తొడిగేటపుడు మరియు వదూ చేసేటపుడు మీ కుడివైపు నుండి మొదలు పెట్టండి అని సెలవిచ్చారు.

దుస్తులు తీసేటపుడు ఎడమవైపు నుండి తీసేవారు, అలాగే చెప్పులు తొడిగేటపుడు ముందు కుడి కాలుకు తొడిగేవారు. ఒకే చెప్పు ధరించి నడవడం నుండి వారించారు, ప్రవక్త (స) వారు ఒకోసారి చెప్పులు ధరించకుండా కూడా తిరిగేవారు,

నడిచేటపుడు ప్రవక్త (స) వారు తన అడుగులను బలంగా వేసేవారు, ఏదో పల్లం వైపునకు నడుస్తున్నారా అన్నట్లుగా వారి నడక ఉండేది, నడకలో తన కాలును నేలమీద పూర్తిగా పైకి ఎత్తేవారు.

స్వారీ చేయడానికి ఉపక్రమించి జంతువు పై కూర్చునేటపుడు 'బిస్మిల్లాహ్' అనేవారు, పూర్తిగా కూర్చున్న తరువాత 'అల్ హందు లిల్లాహ్' అనేవారు. ఆ తరువాత ఈ దుఆ చదివేవారు:

«سُبْحَانَ الَّذِي سَخَّرَ لَنَا هَذَا، وَمَا كُنَّا لَهُ مُقْرِنِينَ، وَإِنَّا إِلَى رَبِّنَا لَمُنْقَلِبُونَ».

"సుబ్ హానల్లదీ సఖ్ఖరలనా హాదా వమా కున్నా లహు ముఖ్రినీన వ ఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన్".

"సమస్త స్తోత్రములు అల్లాహ్ కే చెందును, పరమ పరిశుద్ధుడగు అల్లాహ్ ఈ వాహనాన్ని మాకు లోబరిచాడు మేము (అల్లాహ్ సహాయము లేకుండా) దీనిని లోబరుచుకోలేము నిశ్చయంగా మేమంతా మా ప్రభువు దగ్గరకు మరలిపోవలసి ఉంది". (అబూ దావూద్)

ఆ తరువాతా మూడు సార్లు 'అల్ హందు లిల్లాహ్' అని చెప్పి మరో మూడు సార్లు 'అల్లాహు అక్బర్ అని' చెప్పేవారు, తరువాత ఈ దుఆ చదివేవారు:

«اللَّهُمَّ إِنِّي ظَلَمْتُ نَفْسِي فَاغْفِرْ لِي، إِنَّهُ لاَ يَغْفِرُ الذُّنُوبَ إِلاَّ أَنْتَ». [صحيح أبي داود للألباني].

"అల్లాహుమ్మ ఇన్నీ దలమ్తు నఫ్సీ దుల్మన్ కసీరన్ వాలా యగ్ ఫిరుద్ దునూబ ఇల్లా అంత".

"ఓ అల్లాహ్! నా ఆత్మకు నేనే అన్యాయం చేసుకున్నాను, నన్ను మన్నించు ఎందుకంటే నీవు తప్ప పాపాలను క్షమించే వాడెవ్వడూ లేడు". (అబూ దావూద్, తిర్మిదీ 3-156).

# తోటి వారితో దైవ ప్రవక్త (స) వారి వ్యవహార శైలి

దైవ ప్రవక్త (స) వారు అందరికన్నా అందమైన రూపం కలిగి ఉండేవారు, అలాగే అందమైన ప్రవర్తన కూడా కలిగి ఉండేవారు, విశాలమైన నైతిక గుణాలు మరియు సమతుల్యత కలిగిన వ్యక్తిత్వం వారి సొంతం, ఇంటా బయటా ఎక్కడా కూడా అగౌరవంగా మెలిగేవారు కాదు, ఎంతో హుందాతనంతో ఉండేవారు, అందరికన్నా సత్యసంధుడు, అందరికన్నా మృదు స్వభావి. అందరికన్నా నమ్రత కలిగి గర్వానికి దూరంగా ఉండే తత్వం, విశాల హృదయం, ఆహ్లాదపరిచే పలకరింపు. చెడు యొక్క సమాధానం చెడుతో ఇచ్చేవారు కాదు, క్షమాగుణం కలిగి ఉండేవారు, దైవ నిషిద్ధాలకు సంబందించిన తీవ్ర విషయాలలో శిక్ష తప్పిస్తే ఎవరితోనూ ప్రతీకారం తీర్చుకునేవారు కాదు, నిషిద్ధమైన హద్దులను మీరితే ధర్మాగ్రహం వెలిబుచ్చేవారు.

ప్రవక్త పదవి లభించక పూర్వమే ఆయన్ను (స) అందరూ అమీన్ (నిజాయితీపరుడు, నమ్మకస్తుడు) అనే బిరుదునిచ్చారు, ఉత్తమమైన న్యాయనిర్ణేత మరియు సౌశీల్యవంతుడు అని శత్రువులు సైతం ఒప్పుకునేవారు, ప్రపంచములో మరే మానవునికి అబ్బని సుగుణ సంపద వారికి (స) అబ్బింది,

వారి సుగుణాలు హృదయాలను చలింపజేసేవి, మనస్సులకు హత్తుకుపోయేవి, ఈ సుగుణాల ప్రభావంతో మనస్సులు ఆయన వైపునకు అనుకోకుండానే ఆకర్షింపబడేవి, ప్రజానీకం విపరీతంగా ఆయన వైపు మొగ్గుతూ పోయేది.

యుద్ధభూమిలో పోరాటం తప్పిస్తే తన జీవితంలో ఎవరిపైనా ఒక్కసారి కూడా చేయిచేసుకోలేదు, బానిసలు, సేవకులు, స్త్రీల పై ఎన్నడూ చేయి ఎత్తలేదు.

ఏవైనా రెండు మంచి విషయాలలో ఎంపిక ఇచ్చినపుడు తేలికైనదానిని ఎంచుకునేవారు.

అనస్ (ర) వారి ఉల్లేఖనం: పది సంవత్సరాల పాటు నేను దైవ ప్రవక్త (స) వారి సేవ చేశాను, (ఈ పదేళ్ళలో) వారు ఎప్పుడూ కూడా నన్ను ఏమాత్రం కసురుకోలేదు, ఏమైనా చేస్తే అది ఎందుకు చేశావు అని, చేయకపోతే ఇది ఎందుకు చేయలేదు అని ఎన్నడూ అనలేదు.

ఒకరితో వారు కరచాలనం చేసినా లేదా ఇతరులు వారితో కరచాలనం చేసినా ఎదుటి వ్యక్తి తన చేయిని విడిచేంత వరకూ తన చేయిని విడిచేవారు కాదు, ఒకరితో మాట్లాడేటపుడు పూర్తి జాగరూకతతో అతని మాటలను ఆలకించేవారు.

ఎవరైనా ప్రవక్త (స) వారిని కలిసినపుడు ఆ వ్యక్తితో ప్రవక్త (స) వారు వ్యవహరించే తీరు ఎలా ఉండేదంటే ఈ ప్రపంచంలో నేను మాత్రమే ప్రవక్త (స) వారికి అత్యంత ఇష్టమైన వ్యక్తేమో అని అతను అనుకునే విధంగా ఉండేది.

జరీర్ బిన్ అబ్దుల్లా వారి ఉల్లేఖనం: నేను ఇస్లాం స్వీకరించి, వారు (స)

నాకు తెలిసినప్పటి నుండీ వారిని (స) ఎప్పుడు చూసినా చిరునవ్వుతోనే చూశాను.

అబ్దుల్లా బిన్ హారిస్ (ర) వారి ఉల్లేఖనం: "దైవప్రవక్త (స) వారి కన్నా ఎక్కువ మందహాసం కలిగిన వ్యక్తిని నేను చూడలేదు".

దైవప్రవక్త (స) మాట్లాడేటపుడు వారి మాట్లాడే విధానం ఎలా ఉండేదంటే ఎవరైనా వారి మాటలలోని పదాలను లెక్కించాలనుకుంటే తేలికగా లెక్కించగలడు. మాటలను విడమరచి, స్పష్టంగా అర్ధమయ్యేటట్టు జాగ్రత్తగా మాట్లాడేవారు, వేగంగా మాట్లాడేవారు కాదు, వారి మాటల్లో అసలు వేగమనేదే ఉండేది కాదు, అర్ధమవడానికి తగ్గట్టుగా మాటలను మూడు మూడు సార్లు చెప్పేవారు, వారి మాటల్లో ఒకరకమైన ఆకర్షణ ఉండేది.

ఒక వ్యక్తి తప్పు చేసినట్టు తెలిసినపుడు పేరును బహిర్గతం చేయకుండా 'కొందరు ఇలా మాట్లాడుతున్నారు ఎందుకని 'ఏమిటి! కొందరు ఇలా ప్రవర్తిస్తున్నారు ఎందుకని'? అంటూ సంబోధించేవారు.

ప్రవక్త (స) వారు ఎల్లప్పుడూ దైవ స్మరణలో ఉండేవారు, అందరూ కలిసి కూర్చున్న సందర్భంలో ప్రవక్త (స) వారు ఆ సమావేశంలో కనీసం వంద సార్లు ఇస్తెగ్ఫార్ చేయడం వారి సహచరులు లెక్కించేవారు.

ఇస్తిగ్ఫార్ సంబందించి ఈ దుఆలు తరచుగా చదువుతూ ఉండేవారు:

«رَبِّ اغْفِرْ لِي، وَتُبْ عَلَيَّ، إِنَّكَ أَنْتَ التَّوَّابُ الرَّحِيمُ». [صحيح أبي داود للألباني].

"రబ్బిగ్ ఫిర్ లీ వ తుబ్ అలైయ్యి ఇన్నక అన్తత్ తవ్వాబు ర్రహీమ్". (సహీహ్ ఇబ్న్ హిబ్బాన్).

"నా ప్రభువా నన్ను మన్నించు, నా ప్రశ్చాత్తాపాన్ని స్వీకరించు, నువ్వు మాత్రమే పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడవు, అపార కరుణా ప్రదాతవు".

దైవ సాక్షిగా నేను ప్రతిరోజూ డెబ్బై సార్ల కన్నా అధికంగా అల్లాహ్ తో క్షమాపణ వేడుకుంటాను మరియు ఆయనకు ప్రశ్చాత్తాపం తెలుపుకుంటాను అని ప్రవక్త (స) వారు సెలవిచ్చారు. (బుఖారీ).

(గమనిక: దైవ ప్రవక్త (స) వారు కూడా అల్లాహ్ తో క్షమాపణ కోరుకోవడం మరియు ప్రశ్చాత్తాపం తెలుపుకోవడం అంటే వారు కూడా తప్పులు చేస్తారు అని అర్థం కాదు, క్షమాపణ, ప్రశ్చాత్తాపం అనేది అల్లాహ్ పట్ల మనం వ్యక్త పరిచే అణకువ, దాస్యం మరియు అన్నింటికన్నా మించి ఆరాధనలో భాగము).

దైవ ప్రవక్త (స) వారు ఈ రెండు దుఆలను చాలా ఎక్కువగా చేస్తూ ఉండేవారు:

«رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً، وَفِي الآخِرَةِ حَسَنَةً، وَقِنَا عَذَابَ النَّارِ». [صحيح البخاري].

'రబ్బనా ఆతినా ఫిద్దున్యా హసనతౌ వఫిల్ ఆఖిరతి హసనతౌ వఖినా అజాబన్నార్'

"మా ప్రభూ! ఇహలోకంలోనూ పరలోకంలోనూ మాకు మంచిని ప్రసాదించు, మమ్మల్ని నరక బాధనుండి కాపాడు". (ముస్లిం)

«يَا مُقَلِّبَ الْقُلُوبِ! ثَبِّتْ قَلْبِي عَلَى دِينِكَ». [صحيح الترمذي للألباني].

యా ముఖల్లిబల్ ఖులూబ్ సబ్బిత్ ఖల్బీ అలా దీనిక

"ఓ హృదయాలను మరల్చేవాడా! నా హృదయానికి నీ ధర్మం మీద నిలకడను ప్రసాదించు". (తిర్మిజీ)

ఈ దుఆ తో సమావేశాన్ని ముగించేవారు:

«سُبْحَانَكَ اللَّهُمَّ وَبِحَمْدِكَ أَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ أَنْتَ، أَسْتَغْفِرُكَ وَأَتُوبُ إِلَيْكَ».

[صحيح أبي داود للألباني].

"సుబ్హానకల్లాహుమ్మ రబ్బనా వబి హందిక అల్లాహుమ్మగ్ ఫిర్లీ". (సహీహ్ అల్ ముస్నద్-1619)

అందరికన్నా ఎక్కువ లజ్జ, సిగ్గు కలిగి ఉండేవారు, కన్యకన్నా అధికంగా సిగ్గుపడేవారు.

ఏమైనా విషయం వారికి ఇష్టం లేకపోతే వారి ముఖ కవళికలలోనే ఆ విషయం అర్థమయిపోయేది.

ధాతృత్వం విషయానికి వస్తే ఆ సుగుణాన్ని అంచనా వేయడానికి వీలుపడదు, అందరికన్నా ఎక్కువగా దానధర్మాలు చేసేవారు, అడిగిన వారెవరినీ ఎప్పుడూ కూడా లేదు అని అనలేదు, బీదరికం అంటే అసలేమాత్రం భయం లేకుండా దానధర్మాలు చేసే వ్యక్తి వలే ప్రవక్త (స) వారు దానధర్మాలు చేసేవారు.

దైవ ప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: "నా దగ్గర ఉహద్ పర్వతమంత బంగారం వచ్చినా కూడా మూడు రాత్రుల తరువాత అందులో ఏమైనా నా దగ్గర మిగిలిపోయి ఉండడం నాకు సంతోషాన్ని కలిగించదు, కేవలం నా అప్పు తీరడానికి అట్టి పెట్టుకున్న భాగం తప్ప". (బుఖారీ)

ప్రవక్త (స) వారు ఎంతో సౌమ్యము, సహనము కలిగిన వ్యక్తి కూడా, ఒకసారి ఎడారి తెగకు చెందిన ఒక బెడోయిన్ వ్యక్తి సహాయం కోసం ప్రవక్త (స) వద్దకు వచ్చినపుడు వారు (స) కొందరితో మాట్లాడుతూ ఉన్నారు, ఆ సందర్భంలో ఆ వ్యక్తి తన వస్త్రాన్ని ప్రవక్త (స) వారి మెడలో వేసి గట్టిగా నొక్కి పట్టాడు, దానివల్ల వారు (స) మాట్లాడడంలో కూడా ఇబ్బంది పడ్డారు, ప్రవక్త (స) వారు ఆ వ్యక్తి వైపు తిరిగి చూసి చిరునవ్వు నవ్వారు, ఆ తరువాత, ఈ వ్యక్తికి ఏమైనా సహాయం చేయండి అని ఆదేశించారు. (బుఖారీ)

ధైర్యశౌర్యాలలో ప్రవక్త (స) వారి స్థానం అందరికన్నా ఉన్నతమైనది, ప్రవక్త (స) వారి అనుచరుడైన బరా బిన్ ఆజిబ్ (ర) వారు తన అమితమైన ధైర్య సాహసాలలో తనకుతానే సాటిగా ఉండేవారు, అలాంటి వారు కూడా ప్రవక్త (స) వారి అసమాన సాహసం గురించి ఇలా సెలవిస్తున్నారు : యుద్ధ మైదానంలో పోరాటం ఉచ్ఛస్థితిలో రగిలిపోతున్నపుడు మేము ప్రవక్త (స) వారి దగ్గరకు వెళ్లడానికి భయపడేవాళ్ళము, దానికి కారణం వారు (స) శత్రువుకు మా అందరికన్నా కూడా అత్యంత సమీపంలో ఉండేవారు.

ప్రవక్త (స) వారు ఎల్లప్పుడూ తన అనుచరుల భాగోలులు చూసేవారు. ప్రజల పరిస్థితులు తెలుసుకునేవారు, వారి యెడల దయతో మెలిగేవారు, బిలాల్ (ర) వంటి బీదవారి అప్పులను తీర్చేవారు, పెళ్లికానివారికి పెళ్లి చేయించేవారు, సహచరులు జాబిర్ (ర) ఒక యూదు వ్యక్తి నుండి తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేని స్థితిలో ఉన్నప్పుడు ఇంకొంత సమయం ఇవ్వవలసినదిగా మూడు సార్లు వారి తరపున సిఫార్సు చేశారు. (బుఖారీ)

ఎవరైనా స్త్రీ వచ్చి తన భర్తతో ఉన్న ఏదైనా సమస్య గురించి ఫిర్యాదు చేసినపుడు ఆ సమస్యను విని పరిష్కరించేవారు.

ఒక వ్యక్తి తన మాట వినకుండా మొరాయించిన ఒంటె గురించి దైవ ప్రవక్త (స) వద్దకు వచ్చి మొర పెట్టుకున్నప్పుడు వారు అక్కడకు వెళ్ళి ఆ సమస్యను పరిష్కరించారు. (సహీహ్ అహ్మద్)

దైవ ప్రవక్త (స) వారు అందరితోనూ ఎంతో సఖ్యంగా, ఎంతో వినయపూర్వకంగా మెలిగేవారు, వితంతువులు మరియు అనాథలు అడిగిన సహాయాన్ని ఏనాడూ కాదనలేదు. (సహీ నసయి)

ఒక సారి ఒక స్త్రీ దైవప్రవక్త (స) వారి వద్దకు వచ్చి నాకు మీ సహాయం అవసరం ఉంది అని అడిగినపుడు, చెప్పమ్మా నేను నీకు ఏవిధంగా సహాయపడగలను, నీ సమస్యను ఎలా పరిష్కరించగలను అని అడిగారు, ఆ తర్వాత ఆమె పని పూర్తి అయ్యేవరకూ అక్కడే ఉండి తన సహకారాన్ని అందించి ఆమె పని పూర్తి అవడంలో తోడ్పాటునిచ్చారు. (ముస్లిం)

బార్లీతో చేసిన రొట్టె మరియు చాలాకాలంగా నిల్వ ఉండడం వల్ల వాసన వస్తున్న కరిగిన కొవ్వుతో కూడా ఎవరైనా భోజనానికి పిలిస్తే సంతోషంగా వారి ఆహ్వానాన్ని స్వీకరించేవారు. (బుఖారీ)

దైవ ప్రవక్త (స) వారు ఇలా సెలవిచ్చారు: "మేక కాలు యొక్క చిన్న ముక్కతో కూడా నన్ను భోజనానికి ఆహ్వానిస్తే నేను ఆ ఆహ్వానాన్ని స్వీకరిస్తాను" అని సెలవిచ్చారు. (బుఖారీ)

ఒకసారి డబ్బు అవసరం వచ్చి ప్రవక్త (స) వారు తన కవచాన్ని ఒక యూదుని వద్ద కుదవకు పెట్టారు, కానీ చనిపోయే వరకూ కూడా దానిని విడిపించుకోలేకపోయారు. (బుఖారీ)

దైవ ప్రవక్త (స) వారు పిల్లలను లాలించేవారు, వారితో ఆడుకునేవారు కూడా.

అనస్ బిన్ మాలిక్ వారు ఇలా ఉల్లేఖిస్తున్నారు: "తన కుటుంబం పట్ల దైవప్రవక్త (స) కన్నా దయ కలిగిన వ్యక్తిని నేను చూడలేదు, దారిలో పిల్లలు కనిపించినపుడు వారికి సలాము చేసేవారు". (బుఖారీ)

# తన కుటుంబ సభ్యులితో ప్రవక్త (స) వారు మెలిగే విధానం

దైవప్రవక్త (స) వారి ఇల్లు మట్టి ఇటుకలతో, పై కప్పు ఖర్జూరపు మట్టలతో నిర్మించబడి ఉండేది, ఇల్లు కూడా చాలా ఇరుకుగా ఉండేది, రాత్రిపూట ప్రవక్త (స) వారు నమాజు చదివేటపుడు సాష్టాంగం చేయడానికి స్థలం సరిపోవకపోవడంతో ఆయిషా (స) వారు తమ కాళ్ళను ముడుచుకునే వారు, మరలా వారు (స) నుంచున్నపుడు కాళ్ళను చాపుకునేవారు. (బుఖారీ)

ఎవరైనా ఆ ఇంట్లో చేయి పైకెత్తితే పైకప్పు చేతికి అందేది, ఇంట్లో ప్రవేశించినపుడు మిస్వాక్ (పంటి పుల్లతో తోముకోవడం) చేసేవారు, (బుఖారీ)

ఇంటిలో ఉన్నవారికి సలాం చేసేవారు, ఇంట్లో ఎవరైనా నిద్రపోతూ ఉంటే వారి నిద్రకు భంగం కలుగకుండా, మేలుకొని ఉన్నవారికి మాత్రమే వినిపించేటట్లు మెల్లిగా సలాము చేసేవారు. (ముస్లిం)

ఇంట్లో ప్రవేశించేటపుడు ఈ దుఆ చదవమని బోధించారు:

«اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ خَيْرَ الْمَوْلِجِ وَخَيْرَ الْمَخْرَجِ، بِسْمِ اللهِ وَلَجْنَا، وَعَلَى اللهِ رَبِّنَا تَوَكَّلْنَا، ثُمَّ لِيُسَلِّمْ عَلَى أَهْلِهِ». [الصحيحة وصحيح الجامع].

'అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక ఖైరల్ మవ్ లజి వ ఖైరల్ మఖ్రజి బిస్మిల్లాహి వలజ్నా వ అలల్లాహి రబ్బినా తవక్కల్నా'.

"ఓ మా ప్రభువా నేను ఇంట్లోకి ప్రవేశించేటపుడు దాని మంచిని మరియు బయటకు వెళ్ళేటపుడు దాని మంచిని ప్రసాదించమని అడుగుతున్నాను, అల్లాహ్ నామముతోతో ప్రవేశించాము, మన ప్రభువైన అల్లాహ్ పైనే మా నమ్మకాన్ని ఉంచాము. - ఇంట్లో ప్రవేశించగానే ఇంటివారికి సలాము చేయాలి". (అబూ దావూద్).

ఇంట్లో ప్రవేశించే సమయంలో మరియు భోజనం మొదలు పెట్టే సమయంలో అల్లాహ్ పేరును స్మరించని వారి భోజనము మరియు నిద్రలో షైతాను కూడా పాలుపంచుకుంటాడు అని హెచ్చరించారు.

ఇంటి నుండి బయలుదేరేటపుడు దైవప్రవక్త (స) వారు ఈ దుఆ చదివేవారు:

«اللهم إنا نعوذ بك من أن نَزِلَّ أو نَضِل أو نَظلِم أو نُظلَم أو نَجهل أو يُجهل علينا».

అల్లాహుమ్మ ఇన్నా నఊదు బిక అన్ నజిల్ల, అవ్ నదిల్ల, అవ్ నద్'లిమ, అవ్ నుద్ లమ, అవ్ నజ్'హల అవ్ యుజ్ హల అలైనా.

"అల్లాహ్ యొక్క నామముతో (బయలు దెరుతున్నాను), అల్లాహ్ పైనే మేము పూర్తి నమ్మకం ఉంచాము, ఓ అల్లాహ్ మేము పొరబడడం నుండి లేదా మార్గం తప్పించబడడం నుండి లేదా అన్యాయం చేయడం నుండి లేదా అన్యాయం చేయబడడం నుండి లేదా అజ్ఞానంతో వ్యవరించడం

నుండి లేదా అజ్ఞానంతో వ్యవహరింపబడడం నుండి నీ రక్షణ కోరుకుంటున్నాము". (తిర్మిజీ).

ఒక వ్యక్తి ప్రయాణానికి బయలుదేరుతూ:

«بِسْمِ اللهِّ، تَوَكَّلْتُ عَلَى اللهِّ، وَلاَ حَوْلَ وَلاَ قُوَّةَ إِلاَّ بِاللهِّ، يُقَال لَهُ: هُدِيتَ، وَكُفِيتَ، وَوُقِيتَ، وَتَنَحَّى عَنْهُ الشَّيْطَانُ». [صحيح أبي داود للألباني].

"బిస్మిల్లాహి తవక్కల్'తు అలల్లాహి, వాలా హౌల వాలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్' (అని అన్నప్పుడు).

"అల్లాహ్ యొక్క నామముతో (బయలు దేరుతున్నాను), అల్లాహ్ పైనే మేము పూర్తి నమ్మకం ఉంచాము, నిరోధించే శక్తి మరియు నిజమైన శక్తి కేవలం అల్లాహ్ కు మాత్రమే ఉంది".

అతనికి సమాధానంగా ఇలా చెప్పాలి:

'హుదీత, వ కుఫీత, వ వుఖీత, వ తనహ్హా అన్ హుష్షయ్'తాను'

"నువ్వు దిశానిర్దేశకం చేయబడువు గాక, రక్షింప బడువుగాక, కాపాడబడువుగాక మరియు షైతానుకు దూరంగా ఉంచబడువుగాక". (సహీహ్ అబూ దావూద్).

ఇంట్లో ఉన్నప్పుడు దైవ ప్రవక్త (స) వారు ఏమి చేస్తూండేవారని ఆయెషా (ర) వారిని అడిగినపుడు: "ఇంటి పనుల్లో ఇంట్లోవారికి తోడ్పాటునిచ్చేవారు, అజాన్ ఇచ్చినపుడు బయటకు వెళ్ళేవారు' అని సమాధానమిచ్చారు". (బుఖారీ)

గృహ జీవన మర్యాదలను చక్కగా పాటించేవారు, సాధారణ మనిషిలాగే ఇంట్లో బట్టలను మడత పెట్టేవారు, మేక పాలు పితికేవారు, తన సొంత పనులు చేసుకునేవారు, తన కుటుంబం కోసం చాలా ఉత్తమమైన వ్యక్తిగా ఉండేవారు, ఆయెషా (ర) వారు చెప్పే సుదీర్ఘ కథలను వినేవారు, ఆమెను మురిపించేవారు, ఒకోసారి ఆమెతో పరుగు పోటీ చేసేవారు, ఆ పరుగులో కొన్నిసార్లు ప్రవక్త (స) వారు మరి కొన్నిసార్లు ఆయెషా (ర) వారు గెలిచేవారు. (సహీ అబూ దావూద్).

పండగ రోజులలో ఇథియోపియా (హబషా) దేశపు పిల్లలు ఆడే ఆటలు చూడముచ్చటగా ఉండేవి, ఆయెషా (ర) వారు ఆ పిల్లల ఆటలను చూడడానికి ఇష్టపడేవారు, ప్రవక్త (స) వారు ఆయెషా (ర) వారికి ఆ ఆటలు చూపించేవారు, వారు ప్రవక్త (స) వారి వెనుక నుంచోని కోరుకున్నంత సేపు చూసేవారు. (బుఖారీ).

ప్రవక్త (స) వారు సున్నిత స్వభావం కలిగి ఉండేవారు, ఆమె ఏమైనా కోరుకుంటే అది ఆమెకు చేరే వరకూ దాని పట్ల శ్రద్ధ చూపేవారు. (ముస్లిం).

సఫియా (ర) వారు  ఒంటె పై స్వారీ అవడానికి సహకరిస్తూ ఒంటె ముందు కూర్చునేవారు, అపుడు సఫియా (ర) వారు ప్రవక్త (స) వారి భుజం పై కాలు పెట్టి ఒంటె పైకి ఎక్కేవారు. (బుఖారీ).

తన భార్యల పట్ల సహనం కలిగి ఉండేవారు, ఆడవారు అప్పుడప్పుడూ సహజంగా కనబరిచే చిన్నచిన్న కోపతాపాల పట్ల సహనం కనబరిచేవారు, వారిపట్ల మమకారాన్ని చాటుకునేవారు. (బుఖారీ).

వారి పడక చర్మముతో చేయబడి అత్యంత సాధారణంగా ఉండేది, చర్మములో ఆకులు నింపిన పడకపై నిదురించేవారు, వారి దిండు కూడా ఆకులతో నింపి ఉండేది, లేదంటే చాప పైన పడుకునేవారు, దానికారణంగా చాప గురుతులు వీపు పై పడేవి, ప్రతి రోజురాత్రి నిద్రకు ఉపక్రమించేటపుడు తన రెండు అరచేతులను దగ్గరచేసుకుని "సూరా ఇఖ్లాస్", "సూరా ఫలఖ్" మరియు "సూరా నాస్" చదివి చేతులలో ఊదుకుని ఆ రెండు చేతులను అయినంతమేరా తన శరీరానికి రాసుకునేవారు, తలతో మొదలుపెట్టి ముఖము మరియు ఆ తరువాత శరీరానికి చేతులకు అందినంతమేరా రాసుకునేవారు, ఈ విధంగా మూడు సార్లు చేసేవారు. (బుఖారీ).

ఈ దుఆలతో పాటుగా మరికొన్ని దుఆలు కూడా చదువుతుండేవారు

«الْحَمْدُ للهِ الَّذِي أَطْعَمَنَا وَسَقَانَا، وَكَفَانَا وَآوَانَا، فَكَمْ مِمَّنْ لاَ كَافِيَ لَهُ وَلاَ مُؤْوِيَ». [صحيح مسلم].

'అల్ హందు లిల్లాహిల్లజీ అత్ అమనా వ సఖానా వ కఫానా వ ఆవానా ఫకం మిమ్మన్ లా కాఫీ లహూ వలా ముఉవీ'.

"మనకు ఆహారం అందించిన, నీరు అందించిన, మమ్ములను పోషించిన మరియు ఆశ్రయం కల్పించిన అల్లాహ్'కే సర్వ పొగడ్తలు శోభిస్తాయి. ఎంతో మందికి ఈ ఆహారం మరియు ఆశ్రయం కూడా లేదు". (అబూ దావూద్).

దైవప్రవక్త (స) వారు పక్కపై కుడివైపున తిరిగి పడుకునేవారు, పడుకునేటపుడు తన అరచేతిని తన కుడిచెంప కిందపెట్టుకునేవారు,

ఆపై ఈ దుఆలు పఠించేవారు:

«اللَّهُمَّ قِنِي عَذَابَكَ يَوْمَ تَبْعَثُ عِبَادَكَ». [صحيح أبي داود للألباني].

'అల్లాహుమ్మ ఖినీ అజాబాక యవ్'మ తుబ్'అసు ఇబాదక'

"ఓ అల్లాహ్ పునరుత్థానపు రోజున నీ దాసులను లేపినపుడు నీ శిక్ష నుండి నన్ను కాపాడు". (ముస్లిం)

«بِاسْمِكَ اللَّهُمَّ أَمُوتُ وَأَحْيَا». [صحيح البخاري].

'బిస్మిక అమూతు వ అహ్యా'

"ఓ అల్లాహ్ నీ నామముతోనే నేను చనిపోతాను మరియు బ్రతుకుతాను". (బుఖారీ).

«اللَّهُمَّ أَسْلَمْتُ نَفْسِي إِلَيْكَ، وَوَجَّهْتُ وَجْهِي إِلَيْكَ، وَفَوَّضْتُ أَمْرِي إِلَيْكَ، وَأَلْجَأْتُ ظَهْرِي إِلَيْكَ، رَغْبَةً وَرَهْبَةً إِلَيْكَ، لاَ مَلْجَأَ وَلاَ مَنْجَى مِنْكَ إِلاَّ إِلَيْكَ، آمَنْتُ بِكِتَابِكَ الَّذِي أَنْزَلْتَ، وَبِنَبِيِّكَ الَّذِي أَرْسَلْتَ». [صحيح البخاري].

"అల్లాహుమ్మ అస్లంతు నఫ్సీ ఇలైక, వ వజ్జహ్'తు వజ్ హీ ఇలైక, వ ఫవ్వద్'తు అమ్రీ ఇలైక, వ అల్ జఅతు జహ్రీ ఇలైక, రగ్బతన్ వ రహ్'బతన్ ఇలైక, లా మల్'జఅ వలా మన్'జఅ మిన్క ఇల్లా ఇలైక, ఆమంతు బికితాబి కల్లదీ అన్'జల్త, వ బి నబియ్యిక ల్లజీ అర్సల్'త ".

"ఓ అల్లా! నీకు నేను సమర్పించుకున్నాను, నా ముఖమును నీ వైపుకు తిప్పుకున్నాను, నీ నుండి ప్రతిఫలాన్ని ఆశిస్తూ మరియు నీ శిక్షకు భయపడుతూ నా వ్యవహారాలన్నీ నీకే అప్పగించాను. నీపైనే

ఆధారపడ్డాను. ఆశ్రయం మరియు రక్షణ కేవలం నీ వద్దనే ఉంది, నీవు అవతరింపజేసిన గ్రంధాన్ని నేను విశ్వసించాను, నీవు పంపిన ప్రవక్తను నేను విశ్వసించాను."

ఈ పదాలను పలికిన వ్యక్తి ఒకవేళ ఆ రాత్రికి చనిపోతే తన సహజ నైజం (ఇస్లాం) పై చనిపోతాడు.

«اللَّهُمَّ إِنَّكَ خَلَقْتَ نَفْسِي وَأَنْتَ تَوَفَّاهَا، لَكَ مَمَاتُهَا وَمَحْيَاهَا، إِنْ أَحْيَيْتَهَا فَاحْفَظْهَا، وَإِنْ أَمَتَّهَا فَاغْفِرْ لَهَا، اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْعَافِيَةَ». [صحيح مسلم].

"అల్లాహుమ్మ ఖలఖ్'త నఫ్సీ వ అంత తవఫ్ఫాహా, లక మమాతుహా వ మహ్'యాహా, ఇన్ అహ్'యీ తహా ఫహ్'ఫజ్ హా, వ ఇన్ అమత్తహా ఫగ్ ఫిర్ లహా, అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుకల్ ఆఫియత".

"ఓ అల్లాహ్ నా ఆత్మను నీవే సృజించావు, నీవే దానిని తిరిగి తీసుకుంటావు, దాని జీవితం మరియు మరణం నీ చేతిలోనే ఉన్నాయి, నీవు దానిని జీవితాన్ని ఇస్తుంటే గనక దానిని రక్షించు, ఒకవేళ నీవు దానికి మరణం ఇస్తుంటే గనక దానిని క్షమించు, ఓ అల్లాహ్ నాకు క్షేమంగా ఉంచమని నీతో వేడుకుంటున్నాను." (ముస్లిం).

ప్రవక్త (స) వారు సూరా "సజ్దా", సూరా "ముల్క్" చదవనిదే నిదురపోయేవారు కాదు, ఆయతల్ కుర్సీ చదవడానికి కూడా ప్రాధాన్యత ఇచ్చేవారు, అలాగే సూరా బఖరా యొక్క చివరి రెండు ఆయతులు కూడా చదివేవారు, ఈ రెండు ఆయతులు ఒక రాత్రికి సరిపోతాయని సెలవిచ్చారు.

అలాగే ఈ దుఆలను కూడా ప్రాధాన్యతనిచ్చేవారు:

«بِاسْمِكَ رَبِّي وَضَعْتُ جَنْبِي، وَبِكَ أَرْفَعُهُ، إِنْ أَمْسَكْتَ نَفْسِي فَارْحَمْها، وَإِنْ أَرْسَلْتَهَا فَاحْفَظْهَا بِمَا تَحْفَظُ بِهِ عِبادَكَ الصَّالِحِينَ». [صحيح البخاري].

"బిస్మిక రబ్బీ వదఅతు జంబీ వ బిక అర్'ఫఉహూ, ఫ ఇన్ అమ్'సక్త నఫ్సీ ఫర్'హమ్ హా, వ ఇన్ అర్'సల్ తహా  ఫహ్ ఫద్ హా బిమా తహ్'ఫదు బిహీ ఇబాదక స్వాలిహీన్".

"నీ పేరుతోనే ఓ నాప్రభూవా నేను పడుకుంటున్నాను మరియు నిద్రలేస్తున్నాను, ఒకవేళ నువ్వు నా ప్రాణాన్ని ఆపుకుంటుంటే గనక (నిద్ర నుండి లేవకుండా మరణిస్తే)  నా ప్రాణముపై నువ్వు కరుణ చూపు, ఒకవేళ నువ్వు దానిని వదిలేస్తుంటే గనక నీ సజ్జనులైన దాసులను ఏ విధంగానైతే నువ్వు రక్షిస్తావో అలాగే నా ప్రాణాన్ని రక్షించు". (బుఖారీ)

«اللَّهُمَّ فَاطِرَ السَّمَوَاتِ وَالأَرْضِ، عَالِمَ الْغَيْبِ وَالشَّهَادَةِ، رَبَّ كُلِّ شَيْءٍ وَمَلِيكَهُ، أَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ أَنْتَ، أَعُوذُ بِكَ مِنْ شَرِّ نَفْسِي وَشَرِّ الشَّيْطَانِ وَشِرْكِهِ». [صحيح الترمذي للألباني].

'ఆలిమల్ గైబి వష్షహాదతి ఫాతిరస్సమావాతి, వల్ అర్ది రబ్బ కుల్లి షైఇన్ వ మలీకహు, అష్ హదు అల్లా ఇలాహ ఇల్లా అంత, అఊదుబిక మిన్ షర్రి నఫ్సీ వ మిన్ షర్రిష్ షైతాని వ షిర్కిహి, వ అన్ అఖ్తరిఫ అలా నఫ్సీ సూఅన్ అవ్ అజుర్రహూ ఇలా ముస్లిం'.

"గోచర అగోచరాల జ్ఞానీ, భూమ్యాకాశాల సృష్టికర్తా, సర్వానికి ప్రభువూ మరియు యజమానీ, నీవు తప్ప నిజమైన ఆరాధనకు అర్హుడు  ఎవడూ

లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. నాలోని కీడు నుండి, షైతాన్ కీడు నుండి, వాడి షిర్క్ (భాగస్వామ్యం) నుండి, నీ శరణు వేడుకుంటున్నాను". (ఇబ్ను మాజా : 2/332).





IslamHouse.com

IslamHouseTe Telugu.IslamHouse/ islamhouse.com/te/

islamhousete/ IslamHouseTe/

For more details visit
www.GuideToIslam.com

GUIDE TO ISLAM

contact us :Books@guidetoislam.com

GuidetoIslam.org Guidetoislam1 Guidetoislam www.Guidetoislam.com

جمعية الدعوة والإرشاد وتوعية الجاليات بالربوة

هاتف: ٩٦٦١١٤٤٥٤٩٠٠+ فاكس: ٩٦٦١١٤٩٧٠١٢٦+ ص ب: ٢٩٤٦٥ الرياض: ١١٤٥٧

P.O.BOX 29465 RIYADH 11457 TEL: +966 11 4454900 FAX: +966 11 4970126

OFFICERABWAH




osoulcenter

www.osoulcenter.com

International Organization for Standardization ISO 9001

جائزة السبيعي للتميز في العمل الخيري

To Download This Book, please Visit:

OSOUL STORE

osoulstore.com